


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక  PEN POWER TELUGU DAILY  ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :110 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 23 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :110 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 23 DECEMBER 2024 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ముఖ్యమంత్రి భార్యగా కాదు...
## టీడీపీ కార్యకర్తగా కుప్పం వచ్చా

- కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్న నారా భువనేశ్వరి
- నేడు నాలుగవ రోజు పర్యటన
- ఐదేళ్ల రాక్షస పాలనకు అడ్డుకట్ట పడిందన్న భువనేశ్వరి
- ప్రతి మూడు నెలలకు ఓసారి కుప్పం వస్తానని వెల్లడి




**పెన్ పవర్ డెస్క్:**నిత్యం ప్రజల గురించే తపించే చంద్రబాబు పాలనలో రాష్ట్ర ప్రజలకు అంతా మంచే జరుగుతుందని నారా భువనేశ్వరి అన్నారు. ఐదేళ్ల రాక్షస పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి గెలవడంతో రాక్షస పాలనకు అడ్డుకట్ట పడిందని అన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో 4వ రోజున రామకుప్పం మండలంలోని చల్దిగానిపల్లిలో మహిళలతో నిర్వహించిన ముఖాముఖిలో భువనేశ్వరి పాల్గొన్నారు. అనంతరం పలమనేరు నియోజవర్గం వి. కోటలో హెరిటేజ్ సహాయంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ప్రతి 3 నెలలకూ కుప్పం వస్తా**

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి మూడు నెలలకు ఒకసారి కుప్పం నియోజకవర్గానికి వచ్చి అభివృద్ధి పనులను దగ్గరుండి చూసుంటానని... మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడే నేను మీకు చెప్పాను. మీకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవడం నా బాధ్యత. అటు మంగళగిరిపై నారా లోకేశ్, ఇక్కడ కుప్పం అభివృద్ధిపై నేనూ ఫోకస్ చేశాము. నేను ఇక్కడికి ముఖ్యమంత్రి భార్యలా రాలేదు... టీడీపీ కార్యకర్తగా వచ్చాను.

చంద్రబాబు గారు పదేపదే మీ గురించి చెబుతున్నారు. ప్రతి రోజూ కుప్పంలో జరుగుతున్న అభివృద్ధి గురించి అడిగి తెలుసుకుంటున్నారు. గత ప్రభుత్వం చంద్రబాబు గారి మీద అక్కసుతో కుప్పంలో అభివృద్ధి అన్న మాట వినబడకుండా చేసింది. ఇకపై మీకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కుప్పం అభివృద్ధి కోసం చంద్రబాబు గారు 40 పథకాలు తెచ్చారు.

ప్రతి గ్రామానికి రహదారులు, డ్రైనేజ్, అందరికీ సొంత ఇళ్లు , ఉపాధి కల్పన సహా అన్నింటిపైనా ప్రత్యేక దృష్టి పెట్టాము. కుప్పం నుంచి ఇకపై వలసలు కూడా ఉండవు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ సహా అనేక పరిశ్రమలు రాబోతున్నాయి. మీకు స్థానికంగానే ఉపాధి లభిస్తుంది. ఎవరూ ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు.

**మహిళలు ఆర్థికంగా బలంగా ఉండాలి**

నేను నాలుగు రోజులుగా ప్రతి మీటింగ్ లో నూ మహిళల గురించి ఎక్కువగా మాట్లాడుతున్నాను. స్త్రీలు శక్తిమంతులు. మగవారిని మించి పనిచేయగలరు. నేను ఇది చేయలేను అనే భయం లేకుండా ముందడుగు వేయాలి. అప్పుడే అద్భుతాలు సాధించగలరు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టినప్పుడు, నా నిజం గెలవాలి యాత్ర సమయంలోనూ రాష్ట్రమంతటా మహిళలు నాకు అండగా నిలిచారు. నాకు కొండత ధైర్యాన్నిచ్చి నాలో స్ఫూర్తిని నింపారు.

వివరాలు 2లో..

## అల్లు అర్జున్ ఇంటిపై విద్యార్థి సంఘాల దాడి

- రాళ్లు, టమాటాలు విసిరిన ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు
- అల్లు అర్జున్ ఇంటి దగ్గర ఉద్రిక్తత.. భారీగా పోలీసుల మోహరింపు
- అల్లు అర్జున్ నివాసం ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన
- నివాసంలోకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నం
- అల్లు అర్జున్ ఇంటిపైకి రాళ్లు, టమాటాలు విసిరిన వైనం
- సమాచారం అందుకున్న పోలీసులు
- అల్లు అర్జున్ నివాసానికి వచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి

వివరాలు 2లో..



## తిరుమలలో అనధికార దుకాణాలపై త్వరలో కఠిన చర్యలు



**పెన్ పవర్ డెస్క్:** ప్రక్షాళనలో భాగంగా అనేక చర్యలు చేపట్టామని తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని ఆదేశించారన్నారు. ఆలయ పవిత్రతను కాపాడే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తిరుమల పర్యటనను ప్రతి భక్తుడు గుర్తుపెట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.
“అన్న ప్రసాదాలు, లడ్డూ ప్రసాదం నాణ్యత పెంచాం. భక్తులు క్యూలైన్లలో వేచి ఉండే సమయం

వివరాలు 2లో..

## చంద్రబాబు సెక్యూరిటీ డ్యూటీలోకి అటానమస్ డ్రోన్



**పెన్ పవర్ డెస్క్:** ఏపీ సీఎం చంద్రబాబు సాంకేతిక సాయాన్ని వినియోగించుకుంటూ తనకున్న భద్రతను గణనీయంగా తగ్గించుకున్నారు. భారీ భద్రత, బందోబస్తుకు దూరంగా ఉంటున్నారు. సీఎం నివాసంలో అటానమస్ డ్రోన్ల సాయంతో పరిసరి ప్రాంతాల భద్రత పర్యవేక్షణను పోలీసులు చేపట్టారు. తక్కువ మంది సిబ్బంది, టెక్నాలజీ సాయంతో ప్రణాళికతో వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు ఉండవల్లిలోని సీఎం నివాసంలో అత్యాధునిక

వివరాలు 2లో..

## పేర్ని నాని ఇంటికి నోటీసులు అంటించిన పోలీసులు

- మధ్యాహ్నం 2 గంటల్లోగా స్టేషన్‌కు రావాలని ఆదేశాలు
- నిజానిజాలు చెప్పాలని కోరిన పోలీసులు
- అందుబాటులో ఉన్న రికార్డులు అందజేయాలంటూ నోటీసులు
- జేఎస్ గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం ఘటనలో దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు

వివరాలు 2లో..

మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత పేర్ని నాని, ఆయన కొడుకు పేర్ని కిట్టు నిందితులుగా ఉన్న జేఎస్ గోడౌన్ లో రేషన్ బియ్యం మాయం కేసులో దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. ఇవాళ (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల



## ఇండ్లు లేని వారికి మంత్రి తుమ్మల గుడ్ న్యూస్

ఖమ్మం: ఇండ్లు లేని వారికి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గుడ్ న్యూస్ చెప్పారు. సంక్రాంతి నుంచి ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని శుభవార్త అందించారు. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 57వ డివిజన్ రమణగుట్టలో ఆదివారం (డిసెంబర్ 22) సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల, ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.

వివరాలు 2లో..



## ప్రకాశం జిల్లాలో మళ్లీ స్వల్ప భూకంపం



**పెన్ పవర్ డెస్క్:**(శనివారం) ప్రకాశం జిల్లాలోని ముండ్లమూ రు, తాళ్లూరు మండలాల్లోని పలు గ్రామాల్లో స్వల్ప భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. (ఆదివారం) కూడా ముండ్లమూ రు మండలంలో ఒక సెకను పాటు భూమి కంపించింది. మండల కేంద్రం ముండ్లమూ రుతో పాటు సింగన్నపాలెం, మారెళ్ల గ్రామాలలో ప్రకంపనలు నమోదయాయి. రుసగా రెండవ రోజు కూడా భూప్రకంపనలు నమోదవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కాగా, ఈ మధ్య తెలుగు రాష్ట్రాల్లో వరుసగా నమోదవుతున్న స్వల్ప భూప్రకంపనలు భయపెడుతున్నాయి.

## చెస్ లో నారా లోకేశ్ తనయుడు దేవాన్ష్ వరల్డ్ రికార్డు

- చదరంగంలో వేగంగా పావులు కదపడంలో దేవాన్ష్ రికార్డ్
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో దేవాన్ష్ కు స్థానం
- సర్టిఫికెట్ అందించిన లండన్ సంస్థ
- మంత్రి నారా లోకేశ్ కు పుత్రోత్సాహం
- ఈ రికార్డు కోసం దేవాన్ష్ ఎంతో శ్రమించాడని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**మంత్రి నారా లోకేశ్ తనయుడు దేవాన్ష్ చెస్ లో వేగవంతంగా పావులు కదపడంలో ప్రపంచ రికార్డు సాధించాడు. 9 ఏళ్ల నారా దేవాన్ష్ ‘వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్’ ప్రపంచ రికార్డును సాధించాడు. ప్రతిష్ఠాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ నుండి అధికారిక సర్టిఫికెట్ అందుకున్నందుకు నారా కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. వ్యూహాత్మకమైన

వివరాలు 2లో..

## అభిమానులకు ఇదే నా విజ్ఞప్తి

- మరింత ముదురుతున్న సంధ్య థియేటర్ వ్యవహారం
- ఎవరినీ కించపరిచేలా పోస్టులు పెట్టవద్దన్న అల్లు అర్జున్
- ఫ్యాన్స్ ముసుగులో నెగెటివ్ పోస్టులు పెడుతున్నారని వెల్లడి
- వాటికి దూరంగా ఉండాలని అభిమానులకు సూచన

**పెన్ పవర్ డెస్క్:**సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారం మరింత ముదురుతున్న నేపథ్యంలో, అల్లు అర్జున్ తాజాగా తన అభిమానులకు కీలక విజ్ఞప్తి చేశారు. అభిమానుల ముసుగులో సోషల్ మీడియా లో తప్పుడు పోస్టులు వస్తున్నాయని, వాటికి దూరంగా ఉండాల ని స్పష్టం చేశారు. “నా అభిమానులు తమ

వివరాలు 2లో..



## దళితులకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**పెన్ పవర్ డెస్క్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. బీజేపీ నేతలు అంబేద్కర్ పట్ల వారికున్న అక్కసును వెల్లగక్కారని విమర్శించారు. హోంమంత్రి అమిత్ షా వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తున్నాం..



వివరాలు 2లో..

## ఆ ఘటనకు అల్లు అర్జున్ కారణం కాదు

- సంధ్య థియేటర్ తొక్కిసలాటపై నిన్న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రసంగం
- అల్లు అర్జున్ దే తప్పంటూ తీవ్ర వ్యాఖ్యలు
- ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చిన అల్లు అర్జున్
- అల్లు అర్జున్ కు మద్దతుగా పురందేశ్వరి వ్యాఖ్యలు
- ఆ ఘటన అల్లు అర్జున్ ప్రేరేపించింది కాదని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ కారణం కాదని ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అభిప్రాయపడ్డారు. ఆ సినిమాలో హీరో కాబట్టి అల్లు అర్జున్ పుష్ప-2 ప్రదర్శిస్తున్న థియేటర్ వద్దకు వచ్చాడని అన్నారు. ఆ తొక్కిసలాట ఘటన ఆయన ప్రేరేపించింది కాదని పేర్కొన్నారు. ఈ కేసులో అల్లు అర్జున్ ఏ11 గా ఉన్నారని, అలాంటప్పుడు మిగతా వాళ్లను కాకుండా అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు. తొక్కిసలాట ఘటనపై

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# అక్బరుద్దీన్ స్టార్ట్, రేవంత్ ఫైర్, కోమటిరెడ్డి కంటిన్యూ... అంతా స్క్రిప్టా?

సంధ్య థియేటర్ లో 'పుష్ప-2' బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర సంచలనంగా మారిన నేపథ్యంలో.., దానిపై చర్చ... తెలంగాణ అసెంబ్లీలో శనివారం అక్బరుద్దీన్ లేవనెత్తడం, రేవంత్ రెడ్డి విరుచుకుపడటం, కోమటిరెడ్డి కొనసాగించడానికి ముందు, తర్వాత అన్నట్లుగా మారిపోయిందని చెప్పినా అతిశయోక్తి కాదేమో!

అల్లు అర్జున్ అరెస్టు, విడుదల అనంతరం ఇక వ్యవహారం అంతా చల్లబడినట్లే.. కోర్టు పరిధిలోకి వెళ్లిపోయింది కాబట్టి ఇకపై బయట చర్చలు ఉండనట్లే అనే చర్చలు నడిచాయని అంటున్న వేళ ఒక్కసారిగా తెలంగాణ అసెంబ్లీలో మంటలు రేగాయని అంటున్నారు. అయితే.. ఇదంతా స్క్రిప్ట్ ప్రకారం అన్నట్లుగా స్పందించారు బండి సంజయ్.

అవును... సంధ్య థియేటర్ ఘటన తీవ్రస్థాయిలో రాజకీయ రంగు పులుముకున్న నేపథ్యంలో... ఈ వ్యవహారంపై స్పందించేవాళ్లు కూడా పార్టీల వారీగా విడిపోయి స్పందిస్తున్నారనే చర్చ మొదలైందని అంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం అసెంబ్లీలో జరిగిన వ్యవహారంపై బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ఇందులో భాగంగా... సినీ పరిశ్రమపై సీఎం రేవంత్ రెడ్డి పగబట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో.. సంధ థియేటర్ ఘటనలో మహిళ మృతిని అందరూ ఖండించారని.. అదేవిధంగా.. శ్రీతేజ్ కోలుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని చెప్పారు.

ఈ సందర్భంగా... మృతురాలి కుటుంబానికి అందరూ బాసటగా నిలిచారని.. ఈ సమస్య ముగిశాక అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడితో ప్రశ్న అడిగించారని.. సినిమా తరహా కథ అల్లి మళ్లీ సమస్యను పునఃప్రారంభించినట్లు చేసారంటూ బండి సంజయ్ ఆరోపించారు! దీంతో... ఈ ఆరోపణలు ఒక్కసారిగా సంచలనంగా మారాయి. అలా ఒక ప్లాన్ ప్రకారం అసెంబ్లీ వేదికగా సినిమా ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేశారని.. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా రేవంత్ వ్యాఖ్యలు చేశారని బండి సంజయ్ అన్నారు. ఎంఐఎం ని నమ్మితే గతంలో బీఆరెస్స్ కు పట్టిన గతే కాంగ్రెస్ కూ పడుతుందంటి కేంద్ర మంత్రి బండి సంజయ్ జోస్యం చెప్పారు. ఇక... గురుకుల విద్యార్థులు కలుషిత ఆహారం తిని చనిపోతున్నా.. వారి కుటుంబాలను రేవంత్ రెడ్డి ఏనాడైనా పరామర్శించారా..? ఆ మరణాలకు బాధ్యత వహించారా..? అని నిలదీసిన సంజ... మీకో న్యాయం.. ఇతరులకు మరో న్యాయమా..? అని ప్రశ్నిస్తూ.. రేవంత్ ఇకనైనా కక్ష సాధింపు చర్యలు వీడాలని అన్నారు.

ఇలా శనివారం తెలంగాణ అసెంబ్లీ జరిగిందంతా స్క్రిప్ట్ ప్రకారం అంటూ బండి సంజయ్ చేసిన ఆరోపణలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# అల్లు అర్జున్ ఇంటిపై విద్యార్థి సంఘాల దాడి

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని హీరో అల్లు అర్జున్ ఇంటి వద్ద హై టెన్షన్ నెలకొంది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఓయూ జేఏసీ నాయకులు ఆదివారం (డిసెంబర్ 22) అల్లు అర్జున్ ఇంటిని ముట్టడించారు. దీంతో బన్నీ ఇంటి వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసులను మోహరించారు. ఓయూ జేఏసీ నేతల ఆందోళన నేపథ్యంలో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి హుటాహుటిన అల్లుడి ఇంటికి చేరుకున్నారు. జేఏసీ నేతల ఆందోళన, దాడి ఘటనపై చంద్రశేఖర్ ఆరా తీశారు. అంతకుముందు బన్నీ ఇంటి గేట్ ముందు కూర్చొని బాధిత ఫ్యామిలీకి న్యాయం చేయాలని ఓయూ జేఏసీ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని.. రూ. కోటి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆందోళన సమయంలో కొందరు బన్నీ ఇంటి కంపౌండ్ వాల్ ఎక్కి రాళ్లు రువ్వగా.. మరి కొందరు ఇంట్లోకి వెళ్లి పూల కుండీలను ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. బన్నీ ఇంటి ముందు బైఠాయించిన ఓయూ జేఏసీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఓయూ జేఏసీ నేతల ఆందోళన సమయంలో బన్నీ ఇంట్లో లేరని సమాచారం. ప్రస్తుతం అల్లు అర్జున్ ఇంటి పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్తత... విద్యార్థి సంఘాల ఆందోళన**

హైదరాబాదులో అల్లు అర్జున్ నివాసం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ విద్యార్థి సంఘాలు నేడు అల్లు అర్జున్ నివాసం ఎదుట ఆందోళన చేపట్టాయి. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఖబడ్దార్ అల్లు అర్జున్ అంటూ కూడా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు అల్లు అర్జున్ నివాసంపైకి రాళ్లు, టమాటాలు విసిరారు. అల్లు అర్జున్ ఇంట్లోకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించారు. రాళ్లు తగిలి అల్లు అర్జున్ నివాసంలోని పూలకుండీలు ధ్వంసమయ్యాయి. ఉద్రిక్తతల నేపథ్యంలో, అల్లు అర్జున్ నివాసం వద్ద భద్రతను పెంచారు.

**అల్లు అర్జున్ నివాసానికి వచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి**

హైదరాబాదులో టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ నివాసం వద్ద విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు అల్లు అర్జున్ నివాసంలోకి రాళ్లు, టమాటాలు విసిరారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు... కొద్దిసేపటి కిందటే అల్లు అర్జున్ నివాసంలోకి వెళ్లారు. విద్యార్థి సంఘాల ముట్టడి జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న వ్యక్తుల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. అటు, అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి కూడా తన అల్లుడి నివాసానికి చేరుకున్నారు. జరిగిన ఘటనపై ఆయన ఆరా తీశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై నిన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. సీఎం వ్యాఖ్యలకు స్పందనగా అల్లు అర్జున్ కూడా ప్రెస్ మీట్ పెట్టడంతో వాతావరణం వేడెక్కింది. ఇవాళ విద్యార్థి సంఘాలు అల్లు అర్జున్ నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం చేసిన నేపథ్యంలో, ఈ వ్యవహారం ఇప్పట్లో సద్దుమణిగేలా కనిపించడంలేదు.

# పేర్ని నాని ఇంటికి నోటీసులు అంటించిన పోలీసులు

- మొదటి పేజీ తరువాయి

లోగా స్టేషన్‌కు రావాలంటూ కోరారు. ఈ మేరకు ఆదివారం ఉదయం నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందించేందుకు ఇంటికి వెళ్లగా... ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పోలీసులు తలుపులకు అంటించారు. నిజానిజాలను చెప్పాలని నోటీసుల్లో పోలీసులు కోరారు. అందుబాటులో ఉన్న రికార్డులను అందివ్వాలని పేర్కొన్నారు. కాగా ఈ కేసులో పేర్ని నాని భార్య జయసుధ, ఆమె వ్యక్తిగత కార్యదర్శి మానస తేజ కూడా నిందితులుగా ఉన్నారు.

ఈ కేసులో మానస తేజను ఏ2 ముద్దాయిగా చేర్చారు. పరారీలో ఉన్న మానస తేజ కోసం గాలిస్తున్నారు. కాగా, జేఎస్ గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం ఘటనలో ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామని పోలీసులు స్పష్టం చేశారు.

# ఇండ్లు లేని వారికి మంత్రి తుమ్మల గుడ్ న్యూస్

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరానికి నీటి సరఫరా కోసం రూ.220 కోట్లతో అమృత్ ద్వారా పనులు చేపట్టామన్నారు. మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణకు కోటి 15 లక్షలు, స్లాటర్ హౌస్ నిర్మాణానికి రూ.8 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కాగా, అధికారంలోకి వస్తే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడతలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. సంక్రాంతి తర్వాత లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నారు.

# ఆ ఘటనకు అల్లు అర్జున్ కారణం కాదు

- మొదటి పేజీ తరువాయి

నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వాడీవేడి ప్రసంగం చేయడం తెలిసిందే. ప్రధానంగా అల్లు అర్జున్ పై ఆయన నిప్పులు చెరిగారు. ఈ ఘటనలో అల్లు అర్జున్ తప్పు ఉందంటూ ఆరోపణలు చేశారు. రేవంత్ వ్యాఖ్యలకు స్పందనగా అల్లు అర్జున్ రాత్రి ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చారు. తనపై లేనిపోని అభాండాలు వేస్తున్నారని, చేయని తప్పులు తనకు ఆపాదిస్తున్నారని అల్లు అర్జున్ వాపోయారు. ఆయన తండ్రి అల్లు అరవింద్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రకాశం జిల్లా ఒంగోలులోని కొత్త మామిడిపాలెం రోడ్డులో ఈ రోజు కాకతీయ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బాలికల వసతి గృహం భూమి పూజ కార్యక్రమంలో పురందేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను మీడియా ప్రతినిధులు అల్లు అర్జున్ ఇష్యూపై స్పందన కోరగా, ఆమె తాజా వ్యాఖ్యలు చేశారు.

# అభిమానులకు ఇదే నా విజ్ఞప్తి

- మొదటి పేజీ తరువాయి

అభిప్రా యాలను బాధ్యతాయుతంగా వ్యక్తపరచాలని కోరుకుంటున్నాను. ఎవరినీ వ్యక్తిగతంగా కించపరిచే విధంగా పోస్టులు పెట్టవద్దని విన్నపం. గత కొన్ని రోజులుగా ఫ్యాన్స్ ముసుగులో ఫేక్ ఐడీలు, ఫేక్ ప్రొఫైల్స్ తో పోస్టులు వేస్తున్నారు... వారిపై చర్యలు తీసుకుంటాం. నెగెటివ్ పోస్టులు పెడుతున్న వారికి దూరంగా ఉండాలని నా అభిమానులకు సూచిస్తున్నాను" అంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియాలో ప్రకటన చేశారు.

# చెస్ లో నారా లోకేశ్ తనయుడు దేవాన్ష్ వరల్డ్ రికార్డు

- మొదటి పేజీ తరువాయి

ఆటతీరు, థ్రిల్లింగ్ ప్రదర్శనతో యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ 'చెక్‌మేట్ మారథాన్' పేరుతో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఈ రికార్డ్‌లో దేవాన్ష్ వరుసగా సవాళ్లు విసిరే చెక్‌మేట్ పజిల్‌ల క్రమాన్ని పరిష్కరించాడు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుండి ఎంపిక చేసిన 5,334 సమస్యలు, కాంబినేషన్ల ద్వారా ఈ పోటీని రూపొందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాంశ్ ఈ రికార్డును సాధించగలిగాడు.

**మరో 2 రికార్డులు కూడా దేవాన్ష్ సొంతం**

ఇదిలావుండగా ఇటీవల దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు. అతను 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1 నిమిషం 43 సెకన్లలో పూర్తి చేసాడు. 9 చెస్ బోర్డ్‌లను కేవలం 5 నిమిషాల్లో అమర్చాడు, మొత్తం 32 పావులను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు. దేవాన్ష్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.

**దేవాన్ష్ మెరుపు వేగాన్ని కళ్లారా చూశాను: నారా లోకేశ్ పుత్రోత్సాహం**

చిన్నవయసులోనే తనయుడు దేవాన్ష్ సాధించిన ఈ విజయంపై నారా లోకేశ్ పుత్రోత్సాహం ప్రదర్శించారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... "దేవాన్ష్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం నేను ప్రత్యక్షంగా చూశాను. చదరంగ క్రీడను ఉత్సాహంగా స్వీకరించాడు. అతను గ్లోబల్ ఎరీనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుండి ప్రేరణ పొందాడు. దేవాన్ష్ కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి నేను ధన్యవాదాలు చెబుతున్నాను" అన్నారు.

కాగా, ఈ ఈవెంట్ కోసం దేవాన్ష్ గత కొన్ని వారాలుగా రోజుకు 5-6 గంటల పాటు శిక్షణ పొందినట్టు తెలిసింది. దేవాన్ష్ కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి ఈ విజయంపై స్పందిస్తూ "దేవాన్ష్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థి. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన అతడి మానసిక చురుకుదనం అపారం. అతని చదరంగం ప్రయాణంలో ఇదొక మైలురాయి అని నేను విశ్వసిస్తున్నాను" అన్నారు.

# ముఖ్యమంత్రి భార్యగా కాదు... టీడీపీ కార్యకర్తగా కుప్పం వచ్చా

- మొదటి పేజీ తరువాయి

మీరుణం తీర్చుకోలేము. మీకు అభివృద్ధి ఫలాలు అందేలా చేయడమే మేము చేయగలము.

**ప్రత్యేక ఆకర్షణగా మహిళా కార్యకర్తలు**

రామకుప్పం మండలం చల్దిగానిపల్లి రహదారి పక్కన భువనేశ్వరి గారిని కలవడం కోసం టీడీపీ మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున వచ్చారు. వారంతా పసుపు రంగు చీరలు ధరించి జై తెలుగుదేశం అని రాసి ఉన్న కళ్లజోళ్లు పెట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారిని చూడగానే భువనేశ్వరి గారు కారు దిగి ఆప్యాయంగా పలకరించారు. వారు ఇచ్చిన చీర, పసుపు కుంకుమను స్వీకరించారు.

# దళితులకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

- మొదటి పేజీ తరువాయి

ఒక హెూంమంత్రి హెూదాలో ఉండి చేయాల్సిన వ్యాఖ్యలు కాదు. గత కొద్ది నెలలుగా మణిపూర్ లో హింసాత్మక ఘటలను జరుగుతుంటే.. ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహానికి పూల వేసి నివాళులర్పించారు ఎంపీ వంశీకృష్ణ. అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థలు పెట్టి ఎంతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు.

# తిరుమలలో అనధికార దుకాణాలపై త్వరలో కఠిన చర్యలు

- మొదటి పేజీ తరువాయి

తగ్గించాం. బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాం. తిరుమలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాం. 2047 తిరుమల విజన్‌లో భాగంగా అనేక కార్యక్రమాలు చేయాలి. దాతలు నిర్మించిన అతిథి గృహాల్లో 20 గృహాలకు ఆధ్యాత్మిక పేర్లు పెట్టాలి. అలిపిరి నడక మార్గంలో సౌకర్యాలు, తిరుమలలో పార్కింగ్ సౌకర్యం పెంచాలి. అన్యమత ఉద్యోగుల బదిలీపై న్యాయపరంగా వెళ్తున్నాం. తిరుమలలో (%ుఅతీబఝశ్రీఝ%) అనధికార దుకాణాల వల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. త్వరలో వీటిపై కఠిన చర్యలు తీసుకుంటాం. లడ్డూ ప్రసాదానికి స్వచ్ఛమైన నెయ్యిని వినియోగిస్తున్నాం. దేశవ్యాప్తంగా తితిదేకి 61 అనుబంధ ఆలయాలు ఉన్నాయి. కన్సల్టెన్సీ ద్వారా ఆలయాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద పార్కింగ్ సమస్యలు ఉన్నాయి. ఆకాశ గంగ, పాప వినాశనం తీర్థాలకు భక్తుల తాకిడి పెరిగింది. ఆ తీర్థాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్ విభాగంలో లోటుపాట్లు జరిగాయి. ఈ లోటు పాట్లు జరగకుండా ఒక కమిటీని వేస్తున్నాం. గత ఆరు నెలలుగా తితిదే విజిలెన్స్ అధికారులు బాగా పని చేస్తున్నారు. దర్శన టికెట్లు ఇస్తామని భక్తులను మోసం చేసే వారిని పట్టుకుంటున్నారు" అని శ్యామలారావు అన్నారు.

# చంద్రబాబు సెక్యూరిటీ డ్యూటీలోకి అటానమస్ డ్రోన్

- మొదటి పేజీ తరువాయి

డ్రోన్‌ను ఏర్పాటు చేశారు. ఆ డ్రోన్ తనకు ప్రోగ్రాం ఇచ్చిన విధంగా ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిసర ప్రాంతాల్లో ఎగిరి వీడియోను షూట్ చేస్తుంది. సాధారణ పరిస్థితుల కంటే భిన్నంగా ఏవిధమైన మూమెంట్ కనిపించినా.. కొత్త, అనుమానాస్పద వస్తువులు కనిపించినా మానిటరింగ్ టీమ్‌కు మెసేజ్ పంపుతుంది. సీఎం నివాసంలో పెట్టిన ఈ డ్రోన్ అటానమస్ విధానంలో ఆటోపైలట్‌గా ఆయా ప్రాంతాల్లో ఎగురుతుంది. మళ్లీ వచ్చి నిర్దేశిత డక్‌పై ల్యాండ్ అయి తానే ఛార్జింగ్ పెట్టుకుంటుంది. ఈ డ్రోన్ పంపే డేటాను విశ్లేషించడం ద్వారా ఇంటి పరిసర ప్రాంతాల్లో సెక్యూరిటీని అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ప్రజలు, పార్టీ కార్యకర్తలను తనకు దూరం చేసేలా బందోబస్తు ఉండరాదని సీఎం చంద్రబాబు ఎన్ని సార్లు ఆదేశించినా.. ప్రొటోకాల్ నిబంధనల పేరుతో అధికారులకు అది కష్టతరంగా మారింది. సమస్యను అధిగమించేందుకు డ్రోన్ సాంకేతికత ద్వారా తనకున్న సిబ్బందిని ముఖ్యమంత్రి చంద్రబాబు గణనీయంగా తగ్గించేశారు. అన్ని జిల్లాల అధికారులు ఈ ఆదేశాలు పాటించాలని ప్రభుత్వం తేల్చి చెప్పింది. సీఎం ఆదేశాలతో భద్రతలో సమూల మార్పులు చేశారు. వైకాపా హయాంలో ముఖ్యమంత్రికి 980 మందితో భద్రత కల్పించేవారు. ప్రస్తుతం చంద్రబాబుకు కేవలం 121 మందితో భద్రత కల్పిస్తున్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు కాన్వాయ్‌లో 17 వాహనాలు ఉండగా.. జడ్ ప్లస్ భద్రత ఉన్న ప్రస్తుత సీఎం చంద్రబాబు వాహన శ్రేణి 11 వాహనాలకే పరిమితమైంది.

## సగర సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏపూరి సత్యనారాయణ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 22:**సగర సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తాడేపల్లిగూడెం మండలం మోదుగుంట మాజీ సర్పంచ్ ఏపూరి సత్యనారాయణ నియమితులయ్యారు. ఏలూరులో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సగరసంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర నూతన అధ్యక్షులుగా తాడిశెట్టి గోపిని ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఏపూరి సత్యనారాయణకు పలువురు అభినందనలు తెలిపారు. గతంలో పశ్చిమగోదావరి జిల్లా సగర సంఘం అధ్యక్షునిగా తాడేపల్లిగూడెం మండల బీసీ సెల్ అధ్యక్షునిగా మోదుగ గుంట సర్పంచ్ గా అనేక పదవులు అనుభవించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా।। బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## స్వర్ణాంధ్ర విజన్- 2047 లక్ష్యసాధనకు కృషిమంత్రి సుభాష్

- ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యం




**రామచంద్రపురం, పెన్ పవర్, స్టాప్ రిపోర్టర్,డిసెంబర్ 22:** రామచంద్రపురంలో స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమ నినాదంతో అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక వి ఎస్ ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగింది. తొలుత ఈ సమావేశాన్ని మంత్రి సుభాష్, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర%శీ%లో తొలిసారిగా రామచంద్రపురం నియోజవర్గంలో చేపట్టిన సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించడం ద్వారా నిరుద్యోగం నిర్మూలించి, వారిలో ఆత్మ స్థాయిర్యం నింపేందుకు తొలిమెట్టు పడిందని అన్నారు. స్వర్ణాంధ్ర సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ -2047 లక్ష్యంగా ఈ అవగాహన సమావేశం రామచంద్రపురం నుంచి మొదలు పెట్టడం జరిగింది అన్నారు. కోనసీమ పరిశ్రమలు స్థాపించడానికి అనువైన ప్రాంతం అని, వ్యవసాయ ఆధారిత, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు,స్థాపనకు అనుకూలంగా ఉన్న ప్రాంతమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం మేరకు యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే మా లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ ల

ద్వారా సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం అందించి ప్రోత్సహిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. తనకు రాజకీయాలు కొత్త ఏమో కానీ, సేవా తత్వానికి, మానవత్వానికి మాత్రం పాతవాడినేనని, గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్నా అన్నారు. నన్ను నమ్మి గెలిపించిన రామచంద్రపురం ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి వారి బాగు కోసం, వారు అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు. రామచంద్రపురంలో ఉద్దండ నాయకులను కాదని నన్ను గెలిపించిన రామచంద్రపురం ప్రజలకు సదా రుణపడి ఉంటానన్నారు. పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలుగా సహకరించి, బ్యాంకు రుణాలు కూడా వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే పెట్టుబడిదారులను కూడా తీసుకొస్తాం...సంకల్పంతో రండి మీ బాధ్యత మేము తీసుకుంటాం.. పరిశ్రమలు స్థాపిద్దాం అని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ కోనసీమను అభివృద్ధి చేసేందుకు మంత్రి సుభాష్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఇంటికి ఒక పారిశ్రామిక వేత్త ను తయారు చేసే ప్రక్రియలో తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానన్నారు. ఎం ఎస్ ఎం ఈ అవగాహన కోసం రాష్ట్రంలో తొలిసారిగా రామచంద్రపురంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. ఇదే తరహాలో ప్రతి నియోజకవర్గంలోనూ సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. తన ప్రజలకు మేలు చేయాలని మంత్రి సుభాష్ ఆరాటపడుతుంటారని అన్నారు. గతంలో ఉన్న ఈసీ ఆఫ్ డూయింగ్ ని కూటమి ప్రభుత్వం స్పీడ్ అప్ డూయింగ్ గా మార్చి వేగవంతంగా సేవలు అందేలా కృషి చేస్తుందన్నారు. కోనసీమ జిల్లాలో యువత ఉత్సాహంతో ఉన్నారని వారికి చేయూతనిస్తే ముందుకు దూసుకుపోతారన్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు మాట్లాడుతూ జిల్లాకే తలమానికంగా నిరుద్యోగులైన యువతీ,యువకుల కోసం స్కిల్ డెవలప్మెంట్, పారిశ్రామీకరణ విధానం, ప్రభుత్వం అందించే స్కీములు, కోసం అవగాహన కల్పించడం పట్ల మంత్రి సుభాష్ చర్యలు తీసుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ సమావేశంలో కూటమి సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, రెవెన్యూ డివిజనల్ అధికారి అఖిల, వికాసా ప్రాజెక్ట్ డైరెక్టర్ లచ్చా రావు, తహసిల్దార్ ఎం సావిత్రి, ప్రముఖ వైద్యురాలు ఆశ్లేష, కూటమి నాయకులు, పెద్ద ఎత్తున యువతీ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ థెరిస్సా ఫైన్ ఆర్ట్స్ వార్షికోత్సవం.



**మండపేట.పెన్ పవర్.డిసెంబర్ 22 :**మండపేట మదర్ థెరిస్సా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ 18 వార్షికోత్సవ సంబరాలు ఆదివారం నిర్వహించారు. మండపేటలోని నాళం వారి సత్రంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.రాష్ట్రస్థాయిలో డ్రాయింగు, క్రాఫ్ట్, డాన్స్ ,సంగీతం, మెహందీ, తెలుగు సాంప్రదాయ దుస్తులు, డిఫరెంట్ హెయిర్ స్టైల్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. 30 స్కూల్స్ లో 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో టాలెంట్ను గుర్తించి 300 మందికి బహుమతులు అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని స్కూల్స్ విద్యార్థులు డాన్సులతో, మ్యాజిక్ షో లతో, అలరించారు. వృద్ధ వితంతువులకు బియ్యం, రగ్గులు, పండ్లు పంపిణీ చేసారు. సెంట్రల్ గవర్నమెంట్ మింట్ కంపెనీలో ఇటీవల ఎన్టీఆర్ 100 రూపాయలు నాణెమును ముద్రించిన చిన్నారి నాగ శైల రెడ్డిని, సినీ ఇండస్ట్రీలో బ్యూటిషన్ రాణిస్తున్న మరో చిన్నారి విజయ నాగ లలిత ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మందపల్లి సత్యానందం, తూర్పుగోదావరి, డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల ఆర్టు క్రాఫ్ట్ విభాగాల అధ్యక్షులు కే రామ్మోహన్, సాదా రామకృష్ణ, ఆర్ ఎస్ పేట ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు అధికారాలను ధిక్కరిస్తున్న కబ్జాదారుడు

### పంచాయతీ స్థలం కనిపిస్తే చాలు కబ్జాదారులు ఎగబడుతున్నారు.

### ర్యాలి గ్రామంలో కబ్జాదారుల పరంపరం





**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 22:** కబ్జాదారుల కబంధహ స్తాలలో చిక్కు కుంటున్న ర్యాలి గ్రామం . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో ఎక్కడ పంచాయతీ స్థలం కనిపిస్తే అక్కడ కబ్జాదారుడు ఎగబడుతున్నాడు. గ్రామంలో మెర్ల వీధికి వెళ్లే దారిలో ఉమ్మిడిశెట్టి బాబ్జి అనే భూ కబ్జాదారుడు పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి దౌర్జన్యా నికి తెగబడగా అప్పటి పంచాయతీ అధికారి కోర్టు ను ఆశ్రయించారు. నూతన ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆ కబ్జాదారుడికి నియోజవర్గ నాయకులు అండగా ఉండడంతో హద్దు అదుపు లేకుండా శాశ్వత కట్టడం నిర్మించడంతో పంచాయతీ అధికారి దానిని నిలుపుదల చేయాలని హెచ్చరించారు. ఈ విషయమై పై పూలే అంబేడ్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు మంగం లక్ష్మణరావు మాట్లాడుతూ ర్యాలి గ్రామంలో కబ్జాల పరంపరం కొనసాగితే ర్యాలి మనుగడ కే ప్రమాదం అన్ని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇకనైనా గ్రామంలో కబ్జా దారులకు వీలు లేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో భూములు ఆక్రమణకు గురవడంతో ర్యాలి గ్రామానికి ప్రాజెక్టులు వచ్చినా సరైన భూమి సదుపాయాలు లేక పక్క గ్రామానికి ఆ ప్రాజెక్టును మళ్లించున్నారు. గతంలో పవర్ ప్రాజెక్ట్ 33 కె ర్యాలి గ్రామానికి రావలసిన ప్రాజెక్ట్ గ్రామపంచాయతీ స్థలము లేక అంకంపాలెం గ్రామానికి వెళ్లిన పరిస్థితి అంతే కాక గ్రామ ప్రజలందరికీ సురక్షితమైన గోదావరి జలాలు అందించాలని 80 లక్షల వ్యయంతో జల జీవన్ ప్రాజెక్ట్ కు ప్రయత్నాలు చేసిన గ్రామంలో కనీసం మూడు సెంట్లు స్థలం లేని పరిస్థితిలో ర్యాలి గ్రామం ఉందంటే సిగ్గుతో తలచుకునే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఎవరో వస్తారు ఏదో చేస్తారంటే మన ర్యాలి గ్రామం ఇంకా వెనకకు వెళ్లే పరిస్థితి తప్ప ముందుకు వెళ్లే పరిస్థితి ఉండదని ఇప్పటికైనా ప్రజలు గమనించి అక్రమ కబ్జాదారులకు అడ్డుకట్ట చేయాల్సిందే నని పూలే అంబేడ్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు మంగం లక్ష్మణరావు అన్నారు.

## బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ,కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**రామచంద్రపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, డిసెంబర్ 22:.** మండల పరిధిలోని వెలంపాలెం మహాత్మా జ్యోతిరావు పూలే ఏపీ బీసీ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాలికలను వసతి గృహ స్థితిగతులు కల్పిస్తున్న సౌకర్యాలు మెనూ అమలు తరగతులు నిర్వహణ అంశాలపై ఆరా తీశారు. స్టడీ అవర్స్ నిర్వహణ, పదో తరగతి విద్యార్థులకు వంద రోజు లు కార్యాచరణ ప్రణాళిక అమలు తీరు గురుకులంలో త్రాగునీటి సౌకర్యాలు మరుగుదొడ్లు బాత్రూములు తరగతి గదులు వంటగది డైనింగ్ హాలు స్టోర్ రూమ్ ల స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. బాలిక లను గురుకుల సమస్యల పట్ల ఆరా తీయగా వర్షాలు పడినప్పుడు స్లాబ్ లీక్ అవుతోందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, భవనం శిథిలావస్థకు చేరుకుందని వేరే ప్రైవేట్ అద్దె భవనంలోకి గురుకులాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. బాలికల ఆరోగ్యం పట్ల అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గురుకుల అధికా రులకు సూచించారు. ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా బాలికలు ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించి నేటి పోటీ ప్రపంచంలో రాణించేలా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఉజ్వల భవిష్య త్తును పొందే విధంగా ఉపాధ్యాయ సమాజం అంకితభావంతోపాటుపడాలని సూచించారు. గురుకుల పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య నిర్వహణ ఉండాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో రామచంద్ర పురం ఆర్డిఓ డి అఖిల తాసిల్దార్ సావిత్రి గురుకుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు





# అసాంఘిక శక్తుల చేతుల్లో ఆంజనేయుని ఉత్సవాలా..?





- ఆధ్యాత్మిక ధోరణితో చేయండి
- హనుమంతుని కృప అందరికీ కావాలి..
- రాటమంచిలో ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్, డిసెంబర్ 22.**

ఆధ్యాత్మికతనే ముసుగులో అసాంఘిక శక్తులు ఆంజనేయ స్వామి ఉత్సవాలలో ఆధిపత్యం తీసుకుని రాజకీయాలను చూపించి విభజించి పాలించే ధోరణితో కార్యక్రమాన్ని కలుషితం చేసే వ్యక్తుల చేతుల నుంచి నిర్వహణ బాధ్యతలు తప్పించి ఆధ్యాత్మిక ధోరణితో సంబరాలు నిర్వహించే వ్యక్తులు ముందుకు రావాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆంజనేయ స్వామి గుడి కమిటీ గడచిన కాలంలో నిర్వహణ తీరుపై అసహనాన్ని వ్యక్తం చేశారు. ప్రతీ సంక్రాంతికి అనపర్తి మండలం కుతుకులూరులో జరిగే ఆంజనేయస్వామి ఉత్సవానికి ఎమ్మెల్యే రాట్టమంచి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని రూపాలలో ఆంజనేయస్వామి యొక్క తత్వం చాలా అత్యద్భుతమైన తత్వం.

నారదుడు చెప్పిన నవ విధ భక్తి మార్గాలలో దాస్యం ద్వారా భక్తి ఏవిధంగా ఉండాలి అని నిరూపించిన మహానుభావుడు ఆంజనేయస్వామన్నారు. ఆయన మహా పండితుడైనప్పటికీ ఎక్కడా గర్వం గానీ, తన శక్తి బయటకు చెప్పాలన్న అహం గానీ లేకుండా దాస్యం ద్వారా రాముడికి అనుంగు భక్తుడిగా నడుచుకున్న మహానుభావుడన్నారు.

కలియుగ ప్రభావమేమో గానీ మరి ఏ ఇతర కారణమో గాని ఈ గ్రామంలో అనేక సంవత్సరాలుగా ఉత్సవాలు చేసే పద్ధతులు సరైన క్రమంలో చేయుట లేదన్నది అందరికీ అర్థమవుతున్న విషయం.

ఆధ్యాత్మిక కార్యక్రమాలలో రాజకీయాలను చేర్చడం, విభజించి పాలించు పద్ధతులు పాటించడం, అసాంఘిక శక్తులు ఉత్సవాలను జరిపించడం గానీ వాంఛనీయం కాదన్నారు.

ముఖ్యంగా ఇక్కడ శాంతకుమారి అనే ఒక మహిళని చూడకుండా ఆమెను అన్నివిధాలుగా ఇబ్బంది పెట్టారు. మాపై కూడా వివక్షత చూపించి దూరం పెట్టి ఉత్సవం జరిపించారు. ఈరోజు చాలామంది మీరు ఈ కార్యక్రమానికి హాజరుకావద్దని సూచించినప్పటికీ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో రాజకీయాలు చేయకూడదనే విషయాన్ని మాటలతో చెప్పడమే కాదు చేతలలో కూడా చూపించాలి అనే సదుద్దేశ్యంతో మేము హాజరుకావడం జరిగిందన్నారు. అన్ని ప్రాంతాలలోఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలలో ఐక్యత పెంపొందించేందుకు ఏర్పాటు చేస్తే ఈ గ్రామంలో వ్యాపారాత్మక ధోరణిలో ఉత్సవం జరుపుతున్నారు. ఉత్సవానికి ఎంత పోగుచేయాలి. ఎంత ఖర్చు చేయాలి. వడ్డీకి ఎలా తిప్పాలి అనేది వీరి ధోరణి. ఆంజనేయస్వామి తత్వానికి అనుగుణంగా ఉత్సవం చేస్తున్నామా లేదా అని ఎవరూ ఆలోచించడం లేదు.

భగవంతుని ఉత్సవం ఆధ్యాత్మిక ధోరణి ఉట్టిపడేలా చేయాలి తప్పించి ఇందులో రాజకీయాలు చొప్పించడం సరికాదు. ఇకనైనా గతంలో జరిగిన తప్పులను గుర్తించి భవిష్యత్తులో ఆ తప్పులు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఉత్సవాలను ఆధ్యాత్మిక ధోరణిలో జరిపిస్తూ రాజకీయాలకు దూరంగా వివక్షతలకు తావులేకుండా చేయమని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు పడాల వెంకటసుబ్బ రెడ్డి, గొల్లు హేమ తులసి, తమలం పూడి సూర్రెడ్డి, కర్రి చిన్నారెడ్డి, పులగం తిరుమల రెడ్డిలు ఉన్నారు.

# ప్రథమ చికిత్స ముఖ్యం



**కుక్కునూరు,పెన్ పవర్,డిసెంబర్ 22** :మండలంలోని గ్రామీణ వైద్యుల సమావేశం ఆదివారం ఎస్ కె చాంద్ పాషా అధ్యక్షత న జరిగింది.ఈ కార్యక్రమానికి జనసేన అధ్యక్షులు యుగంధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈకార్యక్రమంలో ఆర్ ఎం పీ వైద్యుల మండల అధ్యక్షులు దైవ ప్రసాద్ మాట్లాడుతూ,మారుమూల గ్రామాల్లో అందుబాటులో ఉంటూ రోగులకు అత్యవసరమైన వైద్య సేవలు అందిస్తూ ప్రాణాలు కాపాడానికి గ్రామీణ వైద్యులు చేసే ప్రథమ చికిత్స ఎంతో ముఖ్యమని కుక్కునూరు మండల గ్రామీణ వైద్యుల వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు కొంగా దైవ ప్రసాద్ అన్నారు.గ్రామాల్లో రోగులకు సమయానికి చికిత్స చేసి ఎందరో ప్రాణాలను కాపాడుతున్న గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.ప్రభుత్వం తరుపున గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి వారి సేవలను మెరుగుపరచాలని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలతో గ్రామీణ వైద్యులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 30 మంది గ్రామీణ వైద్యులు హాజరయ్యారని చాంద్ పాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏ.వెంకట రమణ,సభ్యులు మునుగడ.నాని,ముఖ్య అతిథిగా కుక్కునూరు మండల జనసేన అధ్యక్షుడు ములిశెట్టి.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి పూజలు వదలండి... రాజకీయ ఆరాధనలను మానండి...

- వీరుళ్ళమ్మ ఉత్సవాల రాటమంచిలో నల్లమిల్లి....





**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 22.** భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలకు గ్రామదేవతలు ప్రతీకలని అటువంటి సంబరాలను కార్యక్రమాల్లోనూ వ్యక్తి పూజలను వదులుకోవాలని రాజకీయ ఆరాధనలు మానుకోవాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వీరుళ్ళమ్మ అమ్మవారి కమిటీకి హితవు పలికారు. అనపర్తి గ్రామదేవతగా పూజలు అందుకుంటున్న వీరులమ్మ ఉత్సవాలకు ఆదివారంఆయన రాటమంచి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఏకపక్షంగా, రాజకీయంగా ఉత్సవాలునిర్వహించారని అన్నారు. ఉత్సవాలలో ఒక వ్యక్తి ఆరాధన సముచితం కాదని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో రాజకీయాలు చేయడం సముచితం కాదన్నారు. గ్రామదేవతల ఉత్సవాలు గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీక అన్నారు. కానీ గత ఐదు సంవత్సరాలుగా ఆ లక్ష్యానికి తూట్లు పొడిచి రాజకీయరంగు పులిమి ఒక వ్యక్తి పూజలు, రాజకీయం పార్టీ ఆరాధనలు చేశారన్నారు. రాజకీయ పార్టీలు మధ్యన ఇద్దరు వ్యక్తుల మధ్యన విభేదాలు సృష్టించడం కమిటీ సభ్యులకు భావ్యం కాదన్నారు. ప్రజలు ఆశించిన రీతిగా వేడుకలు జరగాలని, కమిటీ సభ్యులకు ఇతర వ్యక్తులకు లాభదాయకంగా ఉండకూడదని సూచించారు. ఇక్కడ జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలన్నారు. గత సంవత్సరం ఇక్కడ జరుగుతున్న వినోద్ కార్యక్రమాలలో అనేక అవతల గుర్తించామని, అలాగే వీరులను మందిరంలో జరిగే సేవలు ప్రజలకు సంపూర్ణంగా ప్రజలకు అనుగుణంగా ఉండలన్నారు. వినోదాన్ని, పండగ వేడుకలను వ్యాపారం చేయొద్దని హితవు పలికారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకునే పండుగ వీరుళ్ళమ్మ ఉత్సవాలని కుల,మత, రాజకీయరంగు పులమ వద్దని తీవ్ర పదజాలంతో ఘాటుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వీరుళ్ళమ్మ కమిటీ సత్తి వెంకట్రామారెడ్డి, ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, దత్తుడు శ్రీను కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వృద్ధులకు పండ్లు, పాలు బిస్కెట్లు పంపిణీ...



**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 22.** నియోజకవర్గ కేంద్రమైన అనపర్తి శ్రీ రామిరెడ్డి మంగయమ్మ మహిళా వృద్ధాశ్రమంలో వృద్ధులకు సౌకర్యార్థం 25 కేజీలా బియ్యం, బిస్కెట్ ప్యాకెట్లు రస్కులు పంపిణి చేశారు.

అనపర్తి గ్రామానికి చెందిన సి.హెచ్. నూకరత్నం మూడవ వర్ధంతి సందర్భంగా భర్త చింతా వీర రాఘవరెడ్డి ఆర్థిక సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. రైజింగ్ హ్యాండ్స ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో జనస్పందన శ్రీనివాస్ రెడ్డి , నల్లమిల్లి ఆది రెడ్డి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వార్డ్ వాలంటరీ సమస్యలు పరిష్కరించాలి



- ఐటీడీఏ ముందు నిరాహార దీక్ష

**చింతూరు, పెన్ పవర్, డిశంబర్ 22:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ వార్డ్ వాలంటరీ సమస్యలు, పెండింగ్ వేతనాలు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తూ అలానే వాలంటీర్లకు గౌరవ వేతనంగా పదివేల రూపాయలు ఇస్తామన్న మాట ఇచ్చారు, ఆమాట నిలిబెట్టుకోవాలి లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న వాలంటరీ లు అందరు దీక్ష కార్యక్రమాలు చేపడానికి సిద్ధంగా ఉన్నారని పల్లపు వెంకటేష్ సమావేశం లో తెలిపారు. అదే విధంగా చింతూరు, విఆర్ పురం, కూనవరం, ఎటపాక, మండలంలో ఉన్న వాలంటరీ సమస్యలు పరిష్కరించాలి అని, అలానే వాలంటరీ ఉద్యోగ భద్రత కల్పించాలి అని అయన అన్నారు. వాలంటరీ వ్యవస్థని కొనసాగించాలని ఈనెల 26, 27, 28, తేదీల్లో చింతూరు ఐటీడీఏలో మూడు రోజులు పాటు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, నాలుగు మండలాల్లో ఉన్న వాలంటీరు అందరు జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్, పొడియన్ జానీ, కలుముల మహేష్, కుమార్, సోడి దుర్గారావు, రామ్ రెడ్డి, రమేష్, స్రవంతి, పద్మావతి, శాంతి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి.

**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 22:** కాట్రేనికోన మండల మాల మహానాడు జేఏసీ.కేంద్ర హెూంశాఖ మంత్రిగా ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి చట్టసభలను సృష్టించిన,ప్రపంచమేధావి,భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఏకవచనంతో సంబోధిస్తూ పార్లమెంట్లో అవహేలన చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణచెప్పాలని కాట్రేనికోన మాలమహానాడు జేఏసీ డిమాండ్ చేసింది.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో కొత్తచట్టాలను తయారుచేసే పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఈదేశంలో అంబేద్కర్ అంటే ఫ్యాషన్ అయిపోయింది,ఆస్తమాను అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంటున్నారని,అలాఅనడం కన్నా భగవంతున్ని స్మరించుకుంటే ఏడు జన్మలస్వర్గం లభిస్తుందని అనడం దారుణమని మాలమహానాడు జే ఏ సి నాయకులు అమిత్ షా వ్యాఖ్యలను తప్పుపట్టారు.భారత రాజ్యాంగ సృష్టికర్తను ఇలా అవమానించడం తగదని కాట్రేనికోన మాలమహానాడు జె ఏ సి నాయకులు ఆదివారం గేట్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అమిత్ షా వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మను తగలబెట్టారు.ఈకార్యక్రమంలో సీనియర్ దళితనాయకుడు నల్లా నరసింహమూర్తి,జగడం బాలయోగి,వడ్డీ శ్యాంప్రసాద్, అయితాబత్తుల శ్రీనుబాబు,అయితాబత్తుల పండు బాబు,కాశి భరత్,వజ్రపు శరత్, నందిక శ్రీను,బూల పృధ్వి,బూసి రాంబాబు,గుత్తాల వరప్రసాద్,కాశి రోడ్స్,వెంకమ్మ చెరువు యూత్, ఆటో గజినీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 22** ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఎంతో ఉపయోగపడతాయని ముఖ్య ప్రసంగికులు ప్రముఖ సైకాలజిస్ట్ భలే చిన్న బాబు అన్నారు .శనివారం రాత్రి కామయ్యపాలెం గ్రామంలో షాలోమ్ ప్రేయర్ హౌస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు శిలువ మరణం పాపులను రక్షించి పరిశుద్ధులుగా ఉన్న సంఘం కొరకు రెండవ రాకడలు రాబోతున్నారని విశ్వాసులు ఆయన రాకడ దినానికి పరిశుద్ధులుగా తమ జీవితాలను అర్పించుకోవాలని అన్నారు. ముందుగా సండే స్కూల్ విద్యార్థులు ఏసుక్రీస్తు గీతాలాపనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంఘ సేవకురాలు ఎన్ మేరీ కేక్ కట్ చేసి అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సంఘ సేవకుడు పాస్టర్ ఎన్ శామ్యూల్ హ్యాపీ క్రిస్మస్ ,మేరీ క్రిస్మస్ అంటూ తన ఉపన్యాసంతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కామయ్యపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు బండారు అనిల్ కుమార్ ,సేవకులు కండెల్లి శేఖర్, ఎస్ శ్రావణ్ కుమార్, ఎం తిమోతి, నెహ్రూ, గడ్డం చిట్టి వెంకటరావు, నక్కరాజు, కుప్పల వెంకటేశ్వరరావు, ఎన్ చంద్రశేఖర్?, పి రామకృష్ణ, హేమ దుర్గారావు, చల్లా నాగమణి ,పి చంద్ర వెంకటలక్ష్మి తో పాటు సుమారు 400 మంది విశ్వాసులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల అభివృద్ధికి కృషి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 22:** పి అంకంపాలెం, కామయ్యపాలెం పంచాయతీలలో గల గ్రామాలలో మంచి నాణ్యతతో సిసి రోడ్లు పూర్తి చేయనున్నట్లు పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను తెలిపారు. ఆదివారం కామయ్యపాలెం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి గ్రామాలలో సిసి రోడ్లు పోసిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉందని అన్నారు. దశలవారీగా ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కామయ్యపాలెం పంచాయతీలు 1200 మీటర్లు సీసీ రోడ్లు పోయాల్సి ఉండగా ఇప్పటివరకు 900 మీటర్లు పోయడం జరిగిందని తెలిపారు. మిగిలిన రోడ్లు మూడు రోజులలో పూర్తి చేయనున్నట్లు అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు.

# పి వి రావు కు ఘన నివాళి



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 22:**.కాట్రేనికోన మాల మహానాడు.మాలమహానాడు వ్యవస్థాపకులు,దళితుల ఐక్యత కోసం,మాలజాతి ఉన్నతి కోసం తన తుదిశ్వాస విడిచేవరకు పోరాటం చేసిన,దళితపోరాట యోధుడు పోతుల విగ్నేశ్వర రావు (పి.వి.రావు)16 వవర్ధంతి సందర్భంగా ఆయనకు కాట్రేనికోన మండల మాలమహానాడు జె ఏ సి నాయకులు పూలమాలలుతో ఘననివాళి అర్పించారు.ఈ సందర్భంగా కాట్రేనికోన మండల సీనియర్ దళితనాయకుడు నల్లా నరసింహమూర్తి మాట్లాడుతూ స్వర్గీయ పి వి రావు దళితజాతి అభ్యున్నతికోసం నిరంతర పోరాటం చేశారని తెలిపారు.పివిరావు ఆశయాలబాటలోనే జాతిఉన్నతి కోసం అందరూ నడవాలని,రాజ్యాంగ పరిరక్షణ కోసం కదలిరావాలని నల్లా నరసింహమూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు జేఏసీ సభ్యులు జగడం బాలయోగి, వడ్డీ శ్యాంప్రసాద్, అయితాబత్తుల శ్రీనుబాబు, అయితాబత్తుల పండుబాబు, నందిక శ్రీను,వజ్రపు శరత్,కాశి భరత్,బూల పృద్వి,పొద్దోకు బాలు,జొన్నాడ రాజారావు,గెద్దాడ శీను,గుత్తాల వరప్రసాద్,బూసి రాంబాబు,మట్టా రాహుల్ కాశి రోడ్స్,ఆటో గజిని,తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ పై దాడి పోలీస్ స్టేషన్ లోఫిర్యాదు



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:22:**సీతానగరం మండలంలో నల్గొండ గ్రామపంచాయతీ పరిధిలోవీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ బాదంపూడి ముసలయ్య ముగ్గళ్ళ గ్రామంలో గల ఇసుక ర్యాంపు లో ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని మండల అధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తుండగా ముగ్గళ్ళ గ్రామానికి చెందిన లక్ష్మణరావు అనే వ్యక్తి దౌర్జన్యంగా అనుమతులు లేని ఇసుక ర్యాంపు నుంచి ట్రాక్టర్లతో ఇసుక ర్యాంపు లో బాటలు వేసి ఇసుకను తీసుకువస్తుండగా వీఆర్ఏ బాదంపూడి ముసలయ్య ఇసుక ట్రాక్టర్ నుఆపి ఇసుకను ఎక్కడికి తీసుకు వెళుతున్నారు, ఈ ర్యాంపుకు అనుమతులు లేవని చెప్పడంతో వీఆర్ఏ తో వాగ్వాదానికి దిగి ట్రాక్టర్ ఇసుకను తీసుకుని వెళ్ళిపోయారు, విషయం తెలిసిన వెంటనే వీఆర్వోలు సంఘటన స్థలానికి చేరుకుని వీఆర్ఏ పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, ఏది ఏమైనా విధులు నిర్వహిస్తున్న విఆర్వోలపై వీఆర్ఏలపై దౌర్జన్యంగా దొంగ వ్యాపారులు తిరగబడుతున్న అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు, ఈ విషయంపై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ స్పందించి వీఆర్ఏ కు న్యాయం చేయాలని వీఆర్వోల సంఘం అధ్యక్షుడు కన్నెం రాజేంద్రప్రసాద్, మద్దాల దుర్గారావు, కొల్లి సూరిబాబు, ముమ్మిడివరపు చిట్టిబాబు, దొండపాటి రామారావు, ముగ్గళ్ళ వీఆర్వో గోసాల చిన్న, మరియు తదితరులు వీఆర్ఏలకు వీఆర్వోలకు న్యాయం చేయాలని పోలీసులు జిల్లా స్థాయి అధికారులను కోరుతున్నారు,

## బ్రాందీ షాపుపై ఎక్సేంజ్ అధికారులు తనిఖీలు





**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:22:**సీతానగరం మండలంలో సీతానగరంలో శెట్టిబలిపేటలో గ్రామంలో కొంతమంది బ్రాందీ షాపు మాకు ఇక్కడ వద్దు. వేరే చోటకు మార్చండి అంటూ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆదివారం నాడు కోరుకొండ ఎక్స్చేంజ్ ఎస్సై బి. శ్రీనివాసరావు తనిఖీలు నిర్వహించారు, ఈ తనిఖీల్లో భాగంగా గ్రామాల్లో ఉన్నటువంటి కొంతమందిని మహిళలను వివరణ కోరగా బ్రాందీ షాపు ఉండటం వలన మాకు ఎటువంటి అభ్యంతరం లేదని కొంతమంది ఉంది అనిచెప్పడంతో పూర్తి వివరాలు తీసుకుని పై అధికారులకు తీసుకువెళ్లి తదుపరి విచారణ జరుగుతుంది అన్నట్లుగా సమాచారం,

# పాపికొండల విహారయాత్ర బోటింగ్ పాయింట్ అభివృద్ధి శూన్యం....





దివ్యాంగులకు,వృద్ధులకు తప్పని అవస్థలు..
ఆవేదన వ్యక్తం చేస్తున్న పర్యాటకులు...

**దేవీపట్నం,పెన్ పవర్,డిసెంబర్ 22:** పాపికొండలు విహారయాత్రకు వెళ్లే పర్యాటకుల సంఖ్య క్రమేపీ పెరుగుతుంది.ప్రభుత్వానికి, బయట వ్యాపారస్తులకు ఆదాయం బాగా సమకూరుతుంది.టూరిజం శాఖకు ఆదాయం క్రమేపి పెరుగుతుంది.కానీ పర్యాటకులకు కల్పించాల్సిన కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలం అవుతున్నారు.ఈ విషయంపై పర్యాటకుల వద్ద నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.గత ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే ఇక్కడ పర్యాటకులకు కొన్ని వసతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.. ఆ పీవో మారిపోవడంతో ఆ విషయం మరుగున పడిపోయింది.దేవీపట్నం మండలం నుంచి పాపికొండలు విహారయాత్రకు ప్రతిరోజు పర్యాటక బోట్లు వెళుతున్నాయి.వివిధ ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో పర్యాటకులు గోదావరి నదిలో విహారయాత్ర చేయడం జరుగుతుంది.రాజమండ్రి నుంచి పాపికొండల విహారయాత్ర తీసుకువెళ్లి,తీసుకురావడానికి ఒక్క వ్యక్తి నుంచి 1250 ఛార్జ్ చేస్తున్నారు.ఇందులో 250 రూపాయలు రాజమండ్రి నుంచి బోట్ పాయింట్ వరకు వాహనంలో తీసుకు రావడానికి,మిగిలిన వెయ్యి రూపాయలు దేవీపట్నం నుంచి పాపికొండలు విహార యాత్ర కోసం తీసుకుంటారు.ఈ వెయ్యి రూపాయలలోనే ఉదయం టిఫిన్,మధ్యాహ్నం భోజనం,సాయంత్రం స్నాక్స్ ఇవ్వడం జరుగుతుంది.ఇందులో కొంత టూరిజం శాఖకు ఆదాయం వస్తుంది.ప్రతి పర్యాటకుడు వద్ద నుంచి టూరిజం శాఖకు అమౌంట్ వెళుతుంది.ఇలా వచ్చిన డబ్బును వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సి ఉంది.

**అభివృద్ధి పనులు శూన్యం..**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న బోట్ పాయింట్ వద్ద పర్యాటకులకు అనేక వసతులు కల్పించాల్సి ఉంది. బోటు ఎక్కడానికి ర్యాంపు, పర్యాటకులు కూర్చోవడానికి బెంచీలు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. పర్యాటకులు వద్ద నుంచి ఆదాయాన్ని తీసుకుంటున్నారు తప్పా, వసతులు కల్పించడం లేదు.. ఈ విషయంలో టూరిజం శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**దివ్యాంగులు,పెద్ద వయసు వారు వస్తే అవస్థలు..**

పాపికొండల విహారయాత్ర చేయడానికి అన్ని వయసు వాళ్ళు వస్తుంటారు.ఇందులో దివ్యాంగులు,పెద్ద వయసు ఉన్న వారు వచ్చినప్పుడు అవస్థలు పడుతున్నారు.బోటు ఎక్కడానికి ర్యాంపు లేకపోవడం,దివ్యాంగుల కోసం ఎటువంటి ఏర్పాట్లు చేయకపోవడం పట్ల పర్యాటకుల వద్ద నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.గత ఐటీడీఏ పీవోగా పని చేసిన సూరజ్ గనోరే ఇక్కడ పర్యాటకుల సమస్యలు గుర్తించి, ర్యాంపు, బెంచీలు,మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు.ఐటీడీఏ సమావేశపు హాలులో బోట్ల యజమానులు,టూరిజం శాఖ, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులుతో సమావేశం నిర్వహించి,పర్యాటకులకు వసతులు కల్పించాలన్నారు.సూరజ్ గనోరే బదిలీ పై వెళ్లిపోవడంతో ఆ విషయం మరుగున పడిపోయింది.అధికారులు ఈ విషయం పై దృష్టి సారించి పర్యాటకులకు అవసరం అయిన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉంది.

## పెద్ద ఎత్తున నాటు సారా స్వాధీనం



**కుక్కునూరు,పెన్ పవర్,డిసెంబర్ 22 :**మండల పరిధిలోని వేలేరు గ్రామా శివారులో గుట్టు చప్పుడు కాకుండా నాటు సారా అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను కుక్కునూరు సిఐ రమేష్ బాబు,ఎస్సై రామకృష్ణ చాకచక్యంగా పట్టుకున్నారు.వెలేరు గ్రామనికి చెందిన నున్నవత్ సురేష్, బానోత్ జామ్లా,భూక్యా హనుమంతు అను ముగ్గురను అదువులోకి తీసుకొని వారివద్ద నుంచి 50 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నామని కుక్కునూరు సీఐ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ బాబు మాట్లాడుతూ,నాటు సారా తయారు చేసే వ్యక్తుల యొక్క సమాచారం,అమ్మే వారి సమాచారం తెలియపర్చలని సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని సీఐ రమేష్ బాబు తెలిపారు.

## రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ సుజనాకు సత్కారం





**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారి జగ్గంపేట నియోజకవర్గానికి మాజీ శాసనసభ్యులు, అటవీ కార్పొరేషన్ చైర్మన్ సుజన కృష్ణ రంగారావు ఆదివారం విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం పలికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సత్కరించారు. అలాగే రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలాల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, టిడిపి యువనేత మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, జీను మణిబాబు, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము భూపాలపట్నం ప్రసాద్, భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, బస్వా చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## దోష నివారణకు శనీశ్వర స్వామికి ఘనంగా తైలాభిషేకములు





**కొత్తపేట, పెన్ పవర్,డిసెంబర్22:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనీశ్వర )స్వామి వారి దేవస్థానం నందు శనివారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఘనంగా తైలాభిషేకములు నిర్వహించి దోషనివారణ పరిహారం జరుపించుకున్నారు.అనంతరం దేవాలయం వారు ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.ఈసందర్భంగా తైలాభిషేకములు ద్వారా ఆలయానికి 85వేల750రూపాయలు,అన్న ప్రసాదం విరాళాలుగా 27వేల468 రూపాయలు మొత్తం వెరసి 1లక్షా13వేల218రూపాయలు ఆదాయం వచ్చిందని ఉప కమిషనర్ కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు ఒక ప్రకటన లో తెలియజేశారు.

## గురుకుల కళాశాలలో నేషనల్ మ్యాథ్స్ డే



**వై రామవరం,పెన్ పవర్,డిసెంబర్ 22:** రామానుజం జయంతి సందర్భంగా పి ఎర్రగొండ గురుకుల కళాశాలలో నేషనల్ మ్యాథ్స్ డే నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు.

ప్రపంచ గణిత మేధావి రామానుజన్ మన దేశం వాడు కావడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. రామానుజన్ జన్మదిన సందర్భంగా నేషనల్ మ్యాథ్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు వివిధ గణిత ప్రదర్శనలను వివరించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారన్నారు.

# కంపెనీలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయి



జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22: జగ్గంపేట ఏరియా టైల్స్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్ టియు) జనరల్ బాడీ సమావేశం ఆదివారం జగ్గంపేట బాలాజీ టైల్స్ లో నిర్వహించారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మరుకుర్తి ఏసు, అధ్యక్షత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఐ ఎఫ్ టి యు నాయకులు గంటా బాలరాజు, కంపెనీ నాగేశ్వరరావు, నైనపు శ్రీను పాల్గొని ప్రసంగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదని కార్పొరేట్ సంస్థలకు వంతపాడే విధంగా చట్టాలను రద్దుచేసి యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. 8 గంటల పని విధానం పోయి కొత్త చట్టాలు ప్రకారం పని చేయిస్తున్నారని కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. జగ్గంపేట ఏరియాలో టైల్స్ కార్మికులకు ఇవ్వవలసిన బోనస్, ఇంక్రిమెంట్ సెలవు కూలీలు యాజమాన్యం చెల్లించాలని కోరారు. కార్మికులు పని సమయాలలో మెడికల్ సదుపాయాలు, ఈయస్ ఐ సౌకర్యాలు, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. జగ్గంపేట ఏరియాలో ఉన్న టైల్స్ మిల్లులో సంవత్సరానికి ఒకసారి అగ్రిమెంట్ నిర్వహించాలని, సెలవు కూలీలు చెల్లించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. సభకు ముందు టైల్స్ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకులు కామ్రేడ్ ముక్తార్ పాషాన్న కు నివాళులర్పించారు. అనంతరం కాకినాడ జిల్లా టైల్స్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా కంపెనీ నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మరుకుర్తి ఏసు, సహాయ కార్యదర్శిగా గంటా బాలరాజు, ఉపాధ్యక్షులుగా ఇజ్జన సత్తిబాబు, జిల్లా కమిటీ సభ్యులుగా దాకారపు వీరబాబు, అద్దూరి రత్నం, కుండ్ల మహతి రాజు, కుంచె వీరబాబు, కోశాధికారిగా నైనపు శ్రీను 9 మందితో జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది.

# సోమవరం ఎత్తిపోతల పథకం నుండి రైతులకు నీరు విడుదల





జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, డిసెంబర్ 22: కిర్లంపూడి మండలం సోమవరం ఎత్తిపోతల పథకం (పంపింగ్ స్కీమ్) నుండి రబీ సీజన్ కు రైతులకు ఆదివారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సోమవరం ఎత్తిపోతల పథకం నీటి సంఘం అధ్యక్షులు జ్యోతుల కోటి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జ్యోతుల నవీన్, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొన్ని పంపింగ్ స్కీములు పనిచేయక పోవడానికి కారణం అక్కడ రైతుల సమన్వయం లేకపోవడం గత ప్రభుత్వం సహకరించకపోవడం వలన అన్నారు. కానీ సోమవరం పంపిన స్కీమ్ ఇన్ని సంవత్సరాలుగా రైతులకు నీరు నిర్విరామంగా తిరుగుతుంది అంటే ఇక్కడ రైతుల సమన్వయమే ముఖ్య కారణమని నవీన్ అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులకు అన్ని ఎత్తిపోతల పథకాలకు చైర్మన్ ఏర్పాటు చేసి రైతులకు సకాలంలో నీరు అందించే విధంగా చర్యలు తీసుకుని అన్ని ప్రాజెక్టులను కూడా సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటుందని నవీన్ అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులను, చైర్మన్ లను, వైస్ చైర్మన్ లను, డైరెక్టర్లను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ తోట రవి, తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్టు డివిజనల్ ఇంజనీర్ గవరయ్య,డి సి లు నీలం శ్రీను, లింగంపర్తి రాజు, టిడిపి నాయకులు, నీటి సంఘం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# గ్రావెల్ లారీ పట్టివేత



సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:22:సీతానగరం మండలంలో నాగంపల్లి గ్రామ శివారులో గల క్వారీల నుండి రాత్రి వేళల్లో అక్రమంగా గ్రావెల్ రవాణాకు సంబంధించి వారి వద్ద ఎటువంటి పత్రాలు లేకపోవడంతో అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ లారీను ఎట్టకేలకు పోలీసులకు సమాచారం రావడంతో లారీను పట్టుకుని సీతానగరం పోలీస్ స్టేషన్ కు తరలించారు,

# బ్రాందీ షాపుపై ఎక్సైజ్అధికారులు తనిఖీలు





సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:22:సీతానగరం మండలంలో సీతానగరంలో శెట్టిబలిపేటలో గ్రామంలో కొంతమంది బ్రాందీ షాపు మాకు ఇక్కడ వద్దు. వేరే చోటకు మార్చండి అంటూ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆదివారం నాడు కోరుకొండ ఎక్సైజ్ ఎస్సై బి. శ్రీనివాసరావు తనిఖీలు నిర్వహించారు, ఈ తనిఖీల్లో భాగంగా గ్రామాల్లో ఉన్నటువంటి కొంతమందిని మహిళలను వివరణ కోరగా బ్రాందీ షాపు ఉండటం వలన మాకు ఎటువంటి అభ్యంతరం లేదని కొంతమంది ఉంది అనిచెప్పడంతో పూర్తి వివరాలు తీసుకుని పై అధికారులకు తీసుకువెళ్లి తదుపరి విచారణ జరుగుతుంది అన్నట్లుగా సమాచారం,

# ఇందుపల్లి లో దశమ వార్షిక మాస దీక్ష సూర్యారాధన కార్యక్రమం



అమలాపురం రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 22:అమలాపురం మండలం ఇందుపల్లి గ్రామంలో దశమ వార్షిక మాస దీక్ష సూర్యారాధన కార్యక్రమం జనవరి 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు గొర్తి గోపాలకృష్ణ చెప్పారు. జనవరి 30వ తేదీ ప్రారంభమై మార్చి రెండవ తేదీ పూర్ణాహుతి కార్యక్రమం తో మాస దీక్ష సూర్యారాధన కార్యక్రమం పూర్తవుతుందని ఆయన తెలిపారు. దశమ వార్షికం సందర్భంగా పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. దశమ మాస దీక్ష సూర్యారాధన కార్యక్రమానికి సంబంధించి ఆదివారం దశమవార్షిక మాసదీక్షా సూర్యారాధన పూర్వక హెూమశతచండీ యాగశాలా రాట ముహూర్తము ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గొర్తి గోపాలకృష్ణ,గొర్తి వెంకటేశ్వర శర్మ, శిష్ట సత్యనారాయణ మూర్తి, తాతా కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ కు ఘన స్వాగతం





జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22: తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ కు జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మురారి గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ముందుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ సుజన కృష్ణ రంగారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఘన స్వాగతం పలికి మురారి గ్రామదేవత గుబ్బలమ్మ అమ్మవారిని దర్శించుకుని మురారి టిడిపి పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అక్కడ నుండి భారీ ర్యాలీ జగ్గంపేట చేరుకుంది. జగ్గంపేటలో జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ, కొత్త కొండబాబు, తోట నవీన్, పరిమి బాబు, తోట రవి, తోట గాంధీ, జాస్తి వసంత్, ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు బస్వా వీరబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, జీను మణి బాబు, భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, నీలం శ్రీను, సుంకవిల్లి రాజు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, అధిక సంఖ్యలో తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పాప పరిహారార్ధమై యేసు రక్తాన్ని చిందించారు-పాస్టర్ యేసు రాజు



గోపాలపురం,పెన్ పవర్, డిసెంబర్ 22:లోక రక్షకుడైన ఏసుక్రీస్తు మానవులను కాపాడడానికి భూలోకంలో జన్మించారని చిట్యాల ఏసన్న మినిస్ట్రీస్ పాస్టర్ తాడేపల్లి యేసు రాజు అన్నారు. ఈనెల 23వ తేదీ రాత్రి గోపాలపురం భీమోలు రహదారిలో జరగబోయే మెగా క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం గోపాలపురంలో క్రైస్తవ విశ్వాసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలు నిర్వహించే ప్రదేశం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో భాగంగా బాణసంచా కాల్పులు మధ్య క్రైస్తవ గీతాలను ఆలపిస్తూ నృత్య ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ యేసు రాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు 20 24 పూర్వమే భూలోకంలో జన్మించి బోధనలు చేశారని అన్నారు. మానవుల జీవితాన్ని నిర్దేశించడానికి పాప విముక్తికై ఆయన జన్మించి మానవుల కొరకు చివరికి తన ప్రాణాన్ని త్యాగం చేశారన్నారు. నీతి మూలంగా ఆత్మ మూలంగా జన్మించిన ఏసుక్రీస్తుని ప్రతి ఒక్కరూ లోక రక్షకుడిగా అంగీకరించాలన్నారు. ఆయన బోధనలలో భాగంగా నిన్ను వలె నీ పొరుగు వారిని సైతం ప్రేమించాలని అన్నమాటలను ప్రతి ఒక్కరూ ఆచరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సోమవారం రాత్రి జరగబోయే క్రిస్మస్ వేడుకలకు ప్రతి ఒక్కరూ వచ్చి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని ఏసుక్రీస్తు ఆశీస్సులు పొందాలని కోరారు.

## రక్తపింజర్లను పట్టు కొన్న స్నేక్ క్యాచర్ వర్మ



ముమ్మిడివరం, పెన్ పవర్, డిసెంబర్ 22:స్థానిక మండలం మల్లాయిపాలెం లో రెడ్డి వెంకటేశ్వరరావు పొలంలో పని చేస్తుండగా రెండు ప్రమాదకరమైన రెండు రక్తపింజర్లు కనిపించడం తో ఉప్పలగుప్తం మండలం నంగవరానికి చెందిన స్నేక్ క్యాచర్ గణేష్ వర్మకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెంటనే చేరుకుని రక్తపింజరులను పట్టుకున్న వర్మ.ఎప్పుడైనా పాములు కనిపిస్తే నాకు ఫోన్ చెయ్యండి కానీ చంపకండి నాకు సమాచారం ఇస్తే నేను వస్తాను,నా నెంబర్ కి 9949956232 ఫోన్ చెయ్యండి అన్నారు.

## ఈతకోట హై స్కూల్ లో ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆరోగ్య సదస్సు





**రావులపాలెం/కొత్తపేట ,పెన్ పవర్ ,డిసెంబర్22:**అయోడిన్ లోపం వల్ల పిల్లల లో వచ్చే అనారోగ్య సమస్యలు పై డిల్లీకి చెందిన ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ రావులపాలెం మండలం ఈతకోట హై స్కూల్ లో అవగాహన సదస్సును నిర్వహించారు. ముందుగా ఐ.జి.డి కోనసీమ జిల్లా కోఆర్డినేటర్ కే .శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కోనసీమలో ఐదు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఆశీర్వాద స్మార్ట్ ఇండియా వారి ఆర్థిక సహాయంతో చేస్తున్న పలు కార్యక్రమాలు గురించి వివరించారు.అలాగే ఏలూరు ఆశ్రమం హాస్పటల్ కు చెందిన డాక్టర్ శ్రవణ్ అయోడిన్ లోపించడం వల్ల ఎటువంటి అనారోగ్యాలు వస్తాయి, అయోడిన్ ఏ స్థాయిలో తీసుకోవాలి అనే దాని గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. సరైన స్థాయిలో అయోడిన్ తీసుకోకపోతే డ్రై స్కిన్, ఎదుగుదలలో లోపం, థైరాయిడ్, బలహీనత, రక్తహీనత అనేది ఏర్పడుతుందని,దాన్ని నిర్మూలించుటకు ఆయోడిన్ సాల్ట్ ను మాత్రమే వాడాలని ఆకుకూరలు ,పప్పు దినుసులు, పాలు గుడ్లు, డ్రై ఫ్రూట్స్ నిత్యము తగు మోతాదులో తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన అన్నారు.తదుపరి ఎం రవితేజ కళాబృందం వారిచే వీధి నాటిక ద్వారా అవగాహన కల్పించారు .తదుపరి పిల్లలకు ఆరోగ్య విషయాలపై క్విజ్ నిర్వహించి గెలిచిన పిల్లలకు ఎంపీటీసీ బి సీతారత్నం , సర్పంచ్ వై సుబ్బలక్ష్మి, నాగేశ్వరరావు, మిరియాల రాము పిల్లలకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో ఓ ఆర్ డబ్ల్యు సిబ్బంది , ఇన్చార్జ్ హెచ్ఎం బి శ్రీనివాస్ ,పి టి రామకృష్ణ ,వెధిరేశ్వరం హైస్కూల్ యస్.మ్.సి చైర్మన్ మారే సుబ్బాయమ్మ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణిత మేధావి శ్రీనివాస రామానుజన్-శ్రీపాద



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 22:**గణిత శాస్త్రంలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన శ్రీనివాస రామానుజన్ భారతీయుడైనందుకు అందరూ గర్వించాలని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పాఠశాలలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీపాద మాట్లాడుతూ మానవుని దయనందిన జీవితంలో ప్రతిదీ లెక్కల తో ముడిపడి ఉంటుందని గణితమును ప్రేమించుమన్నా తర్కం అన్నది గణితం అంటే సమస్య కాదోయ్ గణితం అంటే సాధనోయి రెక్కలు రాకపోతే తిప్పలు తప్పవు అన్నారు. గణితం ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచ గణిత మేధావులలో రామానుజన్ అగ్రగన్యుడు అన్నారు. మరొక గణిత ఉపాధ్యాయుడు సుందర్ రావ్ మాట్లాడుతూ రామానుజన్ నెంబర్ 1729 గురించి విద్యార్థులకు వివరించారు. మనిషి నిజ జీవితంలో ఎదురయ్యే కష్టాలను అధిగమించడం ఎలా అనేది గణితం నేర్పుతుంది అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్యాలు అరుణ్ కుమారి, తేజస్విని, రమణ, చంద్రశేఖర రావు, పద్మ, రమేష్, సిఆర్పి కొయ్య నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పివిరావు చిత్రపటానికి నివాళులు అర్పించిన మాల మహానాడు నాయకులు

అమిత్ షాను పదవి నుండి భర్త రఫ్ చేయాలంటూ నిరసన ర్యాలీ




**అమలాపురం టౌన్ పెన్ పవర్ డిసెంబర్ 22:**అమలాపురం గడియార స్థంభం సెంటర్ లో డా. బి. ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా మాలమహానాడు ఆధ్వర్యంలో స్వర్గీయ పి. వి. రావు 19 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొని స్వర్గీయ పి. వి. రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం డా. బి. ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా మాలమహానాడు ఆధ్వర్యంలో పార్లమెంట్ లో అంబెద్కర్ ని అవమానకరంగా తక్కువ చేసి మాట్లాడిన అమిత్ షా కి వ్యతిరేకంగా అమలాపురం గడియార స్థంభం సెంటర్ లో అధిక సంఖ్య లో మాల లు పాల్గొని అమిత్ షా కు హటావోసంవిధాన్ బచావో "అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పెయ్యల శ్రీనివాసరావు, పెయ్యల పరశు రాముడు, జల్లి శ్రీనివాసరావు, నాతి శ్రీనివాసరావు, మట్టా వెంకట రావు, పెనుమాల చిట్టిబాబు, గన్నవరపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజలకు సాయం

### రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 22 :**అనారోగ్యంతో బాధపడుతున పేద ప్రజలకు ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సి.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందిస్తున్నట్లు కాకినాడరూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. కాకినాడ గొడారిగుంటలోగల కాకినాడరూ రల్ ఎమ్మెల్యే పంతం నానాజీ నివాసంలో సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బాగంగా రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు నానాజీ లబ్ధిదారులకు సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసారు. అదేవిదంగా జన సేన పార్టీ క్రియాశీల సభ్యులకు ఇన్స్యూరెన్స్ చెక్కులను బాధితు లకు పంపిణీ చేసారు.ఈకార్యక్రమంలో జనసేన పార్టీ కరప మండల అధ్యక్షులు బండారు మురళీ, జనసేన పార్టీ నాయకులు తాటికాయల వీరబాబు, శ్రీరంగు శ్రీను, పెనుగుదురు జనసేన పార్టీ అధ్యక్షులు గంటానాని బాబు, భవాని, రాజబాబు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యక్రమాలను నిలువరించడానికి డ్రోన్లను వినియోగిస్తాం...





### ఎస్సై శ్రీను నాయక్..

**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 22:** జన సామర్థ్యం ప్రదేశాలలో జరిగే అసాంఘిక కార్యక్రమాలను నిలువరించడానికి డ్రోన్లను వినియోగిస్తామని అనపర్తి ఎస్సై ఎల్. శ్రీను నాయక్ అన్నారు. ఆదివారం అనపర్తి లో డ్రోన్ల నిర్వహణపై శిక్షణ శిబిరం జరిగింది. కార్యక్రమం అనంతరం ఎస్సై శ్రీను నాయక్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకుపోలీస్ శాఖలో డ్రోన్ వినియోగ పై అనపర్తి పోలీస్ స్టేషన్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినదన్నారు. వివిధ సందర్భాల్లో జాతర సమయంలో, యాత్రల సమయంలో ఏదైనా పెద్ద ఎత్తున వర్గాలు గొడవలైన, ఎక్కువమంది పాల్గొని శాంతిభద్రతలు విగాథం కలిగించే సందర్భాల్లో, భారీ మొత్తంలో ర్యాలీలు ధర్నాలు నిరసనలు, మరియు నైట్ బీట్ కూడా డ్రోన్ల సహాయంతో పర్యవేక్షించవచ్చునన్నారు. పోలీసులు ప్రవేశించలేని వెళ్లలేని ప్రదేశాల్లో కూడా డ్రోన్ ద్వారా ఆసాంఘిక కార్యక్రమాలను పర్యవేక్షించడం, ప్రణాళిక ద్వారా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. డ్రోన్ కెమెరా వినియోగించి వాటిని పర్యవేక్షించడం ఎలా అనే విషయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.

## అంతరించిపోతున్న కళలను బ్రతికిద్దాం...





● **శ్యామ్ జాదూగర్**

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 22:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో అనూస్ హోమ్ వద్ద ఆదివారం లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్ సీతల కళ్యాణ మహోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.అందులో భాగంగా అంతరించిపోతున్న కళలను బ్రతికిస్తున్న కళాకారులను ఘనంగా సత్కరించి వారికి ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్యామ్ జాదుగర్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను బ్రతికిస్తున్న కళాకారులను బ్రతికించే బాధ్యత మన అందరి పైన ఉందని ఈ సంక్రాంతి సందర్భంగా వారిని అందరూ ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీలోఆదిత్య డిగ్రీ విద్యార్థులు




**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 22 :**స్థానిక ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్, డీ ఎఫ్ ఏ పి (డ్రగ్ ఫ్రీ ఆంధ్ర ప్రదేశ్) ఆధ్వర్యంలో డ్రగ్ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. మత్తు పదార్థాల వ్యతిరేకత పై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలనే ఉద్దేశంతో ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో " సే నో టు డ్రగ్స్" అనే అంశంపై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ అవగాహన ర్యాలీ కళాశాల నుండి ప్రారంభమై లక్ష్మీనారాయణ నగర్, అయోధ్య నగర్, శాంతినగర్ మీదుగా మదర్ థెరిస్సా విగ్రహం వద్ద మానవ హారంగా ఏర్పడి పల్లంరాజు నగర్ మీదుగా సాగింది. ప్రజలకు అవగాహన కలిగే విధంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి అని నినాదాలను చేస్తూ విద్యార్థులు నడిచారు. విద్యార్థులు తయారుచేసిన పోస్టర్లను ఈ ర్యాలీలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డీఎఫ్ ఏపీ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, డీఎఫ్ ఏపీ నోడల్ ఆఫీసర్ టి తేజేశ్వరరావు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఐ గౌరిప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలను అక్కున చేర్చుకోవాలి -డాక్టర్ చప్పిడి



**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 22 :**పేదలను ప్రేమగా చూడాలని వారికి ఆదుకోవాలని సాధ్యమైనంత సహాయపడాలని అలయన్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. నడకుదురు గ్రామంలో కాకినాడ అలయన్స్ క్లబ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పెంకె గోవిందరాజులు అధ్యక్షతన నిరుపేద కుటుంబానికి బియ్యం నిత్యవసర వస్తువులు దుప్పట్లో పంపిణీ చేయడం జరిగింది. పేదలకు సహాయం చేయడంలో ఆలయన్స్ క్లబ్స్ ఎప్పుడు ముందుంటాయని గవర్నర్ శ్రీనివాస్ రావు తెలిపారు.డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ వీరి కుటుంబ పరిస్థితిని రూరల్ ఎమ్మెల్యే పంతంనానాజీ దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి తెలగా వీరభద్రరావు భాను ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వాల లో రికార్డు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 22 :** భారతదేశంలో ప్రాంతీయ పార్టీలలో టిడిపి సభ్యత్వాల నమోదు సరికొత్త రికార్డు సృష్టించిందని పోలవరం నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు పద్దం వెంకటకృష్ణ అన్నారు. ఆదివారం జీలుగుమిల్లిలో మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి సభ్యత్వాల నమోదు 80 లక్ష లు దాటిందని ఇది సరికొత్త రికార్డు అని అన్నారు. భారతదేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని సభ్యత్వాలు టిడిపి సాధించటం గొప్ప విషయమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని అన్నారు. రానున్న రోజులలో టిడిపి సభ్యత్వాలు కోటికి చేరే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు.

# ఉపాధ్యాయులు రాజులు కు ఘనంగా సన్మానం





● మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు టి.ఆర్.డి.ప్రసాద్

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.22**

మండలంలోని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు టి.ఆర్.డి.ప్రసాద్,సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఇటీవల ఉపాధ్యాయ విధుల నుండి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు రాజులు దంపతులకు శాలవాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు టి.ఆర్.డి.ప్రసాద్,మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉపాధ్యాయ విధులలో ఉంటూ వామపక్ష భావాలు కలిగిన ఆయన అందరికీ అభిమాన పాత్రుడు,ఇటీవల ఉపాధ్యాయ విధుల నుండి పదవి విరమణ పొందిన రాజులు ప్రత్యక్ష రాజకీయాలోకి వచ్చారని,అన్నారు.ఇటీవల జరిగిన సిపిఎం జిల్లా మహాసభలలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా ఎన్నుకున్నారు.రాజులు ప్రత్యక్ష రాజకీయలోకి రావడం పేద బలహీన వర్గాలకు శుభవార్త అని,కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘ ఉపాధ్యక్షులు దారుకు బాబురావు,సెక్రటరీ కుకునూరు నాగరాజు,కోశాధికారి మాదిరెడ్డి ధర్మారావు,కాపు సంఘం పెద్దలు కమ్మచిచ్చు సత్యనారాయణ,వడ్లాది రమేష్,మున్నూరు కాపు సంఘం మహిళా సభ్యులు కమ్మచిచ్చుదేవి,దారోగు దుర్గ,మాదిరెడ్డి రామలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## 200 మంది మహిళా పసుపు సైన్యంతో 'సానా'కు స్వాగతం పలికిన నల్లూరి



**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 22:**రాజ్య సభ సభ్యులు సానా సతీష్ బాబు కు స్వాగతం పలికెందుకు 36 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లూరి శ్రీనివాస చౌదరి ఆధ్వర్యంలో 200 మంది మహిళలు పసుపు సైన్యం స్వాగతం పలికారు. సుమారు 200 మంది మహిళలు సానాకు మంగళ హారతులు ఇచ్చి ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో మెయిన్ రోడ్డు సూపర్ బజార్ వద్ద సందడి నెలకొంది. ఈ సందర్భంగా 36 వ డివిజన్ ఇన్ చార్జ్ నల్లూరి శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతా పెద్దలసభ రాజ్య సభకు సానా సతీష్ బాబును ఎంపిక చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహన్ని నింపిందని తెలిపారు. రాజ్య సభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా కాకినాడ వస్తున్న నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. సతీష్ బాబు పట్ల ఉన్న అభిమానంతో తమ డివిజన్ మహిళలు పసుపు చీరలు ధరించి స్వచ్ఛందంగా ర్యాలీగా తరలి వచ్చారు అన్నారు. తమ నాయకుడు ఎమ్మెల్యే కొండబాబు పిలుపుతో భారీ ఎత్తున టిడిపి శ్రేణులు, కార్యకర్తలు,అభిమానులు తమ ఆనందం వ్యక్తం చేస్తూ ఈ స్వాగత కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 36 వ డివిజన్ మహిళా నాయకురాలు నల్లూరి తులసి,ఆకెళ్ళ ప్రసాదు,ఉప్పులూరి వీరభద్రరావు, కె శ్రీనివాస్,చాట్ల వీరబాబు,సరగడ గృహలక్ష్మి,భాగీ పాపారెడ్డి ,కర్రీ మహేష్ తదితరులు ఉన్నారు.

## యుటిఎఫ్ ఆలమూరు మండల అధ్యక్షునిగా శ్రీనివాసరావు



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 22:**యుటిఎఫ్ ఆలమూరు మండల అధ్యక్షునిగా అద్దరి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. యుటిఎఫ్ మండల సమావేశం యుటిఎఫ్ హోమ్‌లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈవో భమిడిపాటి అప్పాజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ, పదోతరగతి మోడల్ టెస్ట్ పేపర్లను ఆయన ఆవిష్కరించారు. టెస్ట్ పేపర్స్ తయారు చేసిన యుటిఎఫ్‌ను ఆయన అభినందించారు.అనంతరం యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షునిగా దాసరి నాగేశ్వరరావు, అధ్యక్షునిగా అద్దరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బొంతు లోకేష్, సహాధ్యక్షులుగా జిజె.పుత్రకుమార్, సిహెచ్ఎస్‌విజి.శ్యామల, కోశాధికారిగా బివిఎన్.మూర్తితో పాటు 12 మంది సభ్యులతో నూతన కార్యవకర్గం ఎన్నికైంది. ఈ కార్యక్రమంలో వైవివి.రమణ, జివిఎస్ఎస్.జోగేశ్వరరావు, పివివిజిఎస్ఎన్.మూర్తి, ఇ.రమేష్, అద్దరి శ్రీనివాసరావు,బి.లోకేష్, కెవిఆర్.బాపూజీ, జి.భాస్కర్‌రెడ్డి, జి.ప్రకాశం, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవం అయినా ఉపయోగం లేని సచివాలయం




**వై రామవరం, పెన్ పవర్,డిసెంబర్ 22 :** గ్రామ సచివాలయాలు ప్రారంభోత్సవం చేసి పది నెలలు కావస్తున్నా నేటికీ ఉపయోగించకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని కే. ఎర్రగొండ గ్రామ సచివాలయం నిర్మాణం పూర్తి కాకపోయినా, గత ఫిబ్రవరిలో అప్పటి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల ముందే హడాహుడిగా ప్రారంభోత్సవాలు నిర్వహించారని స్థానికులు తెలిపారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, కానీ నేటికి భవనాలు ఉపయోగం లోనికి రాలేదని పంచాయతీ కార్యదర్శి అన్నారు. విద్యుత్ సరఫరా లేదని, కాంట్రాక్టర్ అంటున్నారని అందువల్లే భవనాలను తమకు అప్పగించ లేదని కార్యదర్శి తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి భవన నిర్మాణం పూర్తిచేసి ఉపయోగం లోనికి తీసుకు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువ కోరుచున్నారు.

## జనసేన సభ్యత్వ చెక్కులు అందజేత





**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 22:**కార్యకర్తల సంక్షేమం కోసం,వారి కుటుంబాల క్షేమం కోసం ఆలోచించే పార్టీల్లో జనసేన ముందుంటుందని కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.ఆయన ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన ఆలమూరులో జనసేన కార్యాలయం వద్ద జనసేన సభ్యత్వ చెక్కులను అందజేశారు. ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి కోలుకుంటున్న జనసైనికులు పెట్టా రంగనాథ్ కు రూ.32 వేలు,చిన్నం వీరబాబుకు రూ.50 వేల చెక్కులను బండారు శ్రీనివాస్ అందజేశారు. వీరిరువురిచేత క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించిన వాలంటీర్లు,మండల ప్రధాన కార్యదర్శి బైరిశెట్టి రాంబాబు, శిరిగినీడి పట్టాభిలను బండారు శ్రీనివాస్ అభినందించారు. జనసేన లక్ష్యాలు, సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్న కార్యకర్తలను ఆదుకోవడమే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశంమన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు సూరపురెడ్డి సత్య,చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాసరావు చౌదరి,నాగిరెడ్డి వెంకటేశ్వరరావు,సలాది జయప్రకాష్ నారాయణ, కొత్తపల్లి నగేష్,పడాల అమ్మిరాజు,డిపి రావు,చల్లా వెంకటేశ్వరరావు,చల్లా బాబి,సిరిగినేడి పట్టాభి,కట్టా రాజు, కంఠంశెట్టి చంటి,బండారు బాబి, కుడిపూడి ప్రసాద్,నాగిరెడ్డి తాతారావు ,రాజాని సుబ్రమణ్యం, పసుపులేటి సాయిబాబా తదితర నాయకులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపం పై అవగాహన కళాజాతాలు.





**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 22:**మండలంలోని నర్సిపూడి,చొప్పెల్ల, మడికి గ్రామాల్లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్-ఐటిసి ఆధ్వర్యంలో ఆదివారం పై అవగాహన కల్పిస్తూ బుర్రకథ కార్యక్రమాలు నిర్వహించారు. అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతల గురించి వివరించారు. ఆహారంలో అయోడిన్ సరైన మోతాదులో లేకపోవడం వల్ల అయోడిన్ లోపం ఏర్పడుతుందని, ఈ లోపం వల్ల మానసిక మరియు శారీరక అభివృద్ధిలో వెనుక పడడం వంట సమస్యలు ఏర్పడతాయన్నారు.ఈ రుగ్మతలు ఏర్పడకుండా ఉండాలంటే అయోడిన్ అధికంగా ఉండేటువంటి సముద్రపు ఆహారాలు, చేప, గుడ్డు, పాల ఉత్పత్తులు ,అయోడైజ్డ్ ఉప్పు ,ఇనుము అధికంగా ఉండే ఆహారాలు పాలకూర, మాంసం ,చేప ,ఉసిరి, విటమిన్ సి వంటివి రోజువారి ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కె. శ్రీనివాస్,ఓఆర్డబ్ల్యు ఎస్. సునీత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గణిత మేధావి రామానుజన్.






**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 22:**1887 డిసెంబర్ 22న తమిళనాడులో నిరుపేద కుటుంబంలో జన్మించిన రామానుజన్ 12 ఏళ్ల వయసులోనే గణితంలో అసాధారణ ప్రతిభను చూపారని ఆలమూరు మండలం చెముడులంక శ్రీ సత్య విద్యా నికేతన్ ముఖ్య సలహాదారులు జీజే పుత్ర కుమార్ పేర్కొన్నారు. శ్రీ సత్య విద్యానికేతన్ ఆవరణలో రామానుజన్ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 లేకుండా గణితం లేదని అన్నారు. అపారమైన మేధస్సుతో భారత దేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగరవేసిన మహా గణిత శాస్త్రవేత్త రామానుజన్ అని అన్నారు. మన భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. అనంతరం విద్యార్థులచే అనేక గణిత ఫార్మూలాలు తయారు చేయించి పాఠశాలలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు ప్రమోద్ నాగేశ్వరరావు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి విజయకుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేశవరంలో ఎమ్మెల్సీ తోట చేతుల మీదుగా దూలం వారి పెట్రోల్ బంక్ ప్రారంభం



**మండపేట.పెన్ పవర్.డిసెంబర్ 22:**నాణ్యమైన పెట్రోల్ విక్రయించి వినియోగదారుల మనసు గెలుచుకోవాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండలంలోని కేశవరంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్న బాబు కుటుంబ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ఆదివారం ఆయన ప్రారంభించారు. బొమ్మూరు రహదారిలో దూలం నాని స్థాపించిన నయారా పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులతో పాటు అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట రిబ్బన్ కట్ చేసి పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దూలం వెంకన్న బాబు కుటుంబ సభ్యుల్లో ఒకరైన నాని నెలకొల్పిన పెట్రోల్ బ్యాంక్ వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. బంకులోని పెట్రోల్ డీజిల్ ఇంధనాల సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించి ఖాతాదారులను ఆకట్టుకోవాలని, తద్వారా వ్యాపార అభివృద్ధి సాధించాలని కాంక్షించారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, మండపేట మున్సిపల్ చైర్మన్ పతివాడ దుర్గారాణి, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, మండపేట రాయవరం మండలాల జడ్పీటీసీ సభ్యులు కుడుపూడి భవాని రాంబాబు, నల్లమిల్లి మంగతయారు, కేశవరం సర్పంచ్ పెదపాటి సత్యనారాయణమూర్తి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# రైతులతో మమేకం కావాలి...

- సమస్యలను పరిష్కరించాలి..
- నీటి సంఘాల అధ్యక్షుల సత్కార సభలో నల్లమిల్లి...







**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 22.**

తెలుగు దేశం ప్రభుత్వంపై ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులతో మమేకమవుతూ వారి సమస్యలను పరిష్కార దిశగా నీటి సంఘ అధ్యక్షులు, డీసీ కమిటీలు అధ్యక్షులు చర్యలు తీసుకుంటూ పార్టీ, ప్రభుత్వ ప్రతిష్టను పెంచే దిశగా పనిచేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన అనపర్తి ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నీటి సంఘ అధ్యక్షులు సత్కార సభలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు నీటి సంఘాల అధ్యక్షులను, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో మనందరి పైన బాధ్యతలు పెరిగాయి అన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం నీటిపారుదల వ్యవస్థను కనీసం పట్టించుకోలేదని అందుకే రైతాంగంలో వారు విశ్వాసాన్ని కోల్పోయారన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం రైతుల కోసం, వాళ్ల సంక్షేమం కోసం అహర్నిశలు ఆలోచన చేస్తుందన్నారు. అనంతరం ఇటీవల నీటి సంఘాలకు అధ్యక్షులకు, డీసీ కమిటీ చైర్మన్ లకు, వైస్ చైర్మన్ లకు, ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కు రామకృష్ణారెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో నీటి సంఘ అధ్యక్షులతోపాటు కూటమినేతలు పాల్గొన్నారు.

# చుక్కల జింక మాంసం లభ్యం దర్యాప్తు చేస్తున్న అటవీ శాఖ అధికారులు



**రాజవొమ్మంగి పెన్ పవర్ డిసెంబర్ 22:** రాజవొమ్మంగి మండలం అటవీ శాఖ అధికారుల వివరాలు ప్రకారం కింద్ర పంచాయితీ ముంజవరపాడు గ్రామంలో నలుగురు వ్యక్తులు వన్యమృగాల వేటలో చుక్కల జింకను హతమార్చి మాంసం తోటి దుండగులను గుర్తించినట్లు అటవీశాఖ అధికారులు మీడియాకు వెల్లడించారు ముంజవరపాడు గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులపై అటవే శాఖ చట్ట 1972 ప్రకారం కేసు నమోదు చేసినట్లు అటవిశాక అధికారులు తెలిపారు.

# ఉద్యోగ ధర్మమే పరమావధిగా, భావించే వ్యక్తి సీఐ ప్రశాంత్ కుమార్



**అమలాపురం రూరల్, పెన్ పవర్,డిసెంబర్,22**

డా. బి.అర్.అంబెడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన తరుణంలో, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసి దుర్గారావు,మరియు దేవగుప్తం సర్పంచ్ సాధనాల వెంకట్రావు, అడ్వాకెట్ యాలంగి సత్యనారాయణ, బిఎస్పి నాయకులు జిత్తుక సత్యనారాయణ, మండల సీనియర్ దళిత నాయకులు, మంగం నాగభూషణం, కాశి బాలయోగి,యువ నాయకులు వడ్డి సత్యనారాయణ, తదితరులు ప్రశాంత్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కోనసీమ ప్రాంత ప్రధాన మండలాల్లో సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ అధికారి గా తన ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించి లా %ఊ% ఆడర్ కంట్రోల్ చెయ్యడం విషయంలో మంచి గుర్తింపు తెచ్చుకుని పై అధికారులు చేతులు మీదుగా ప్రశంసలు అందుకొని సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ అధికారి స్థాయి నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ అధికారి గా పదోన్నతి పొంది మరింత ఉత్సాహంతో తన వంటి పై
యూనిఫామ్ ధైవంగాను
శాంతి భద్రతల పరిరక్షణలో
సంఘ విద్రోహుల పట్ల సింహ స్వప్నం గాను, సమాజ బక్షకుల వెన్నులో వణుకు పుట్టించే డైనమిక్ పోలీస్ అధికారి గాను, ప్రజా హితం కోసం పై అధికారుల అదేశాలును 24/7 నీతి, నిజాయితీ,నిబద్ధతతో నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో అలుపెరుగని,వెన్ను చూపని ధైర్యాశాలి గాను, భద్రత, భరోసా, బాధ్యత,అనే పదాలకు నిలువెత్తు నిదర్శనం గాను, మంచి కోసం ప్రతి క్షణం తపిస్తూ, దేరింగ్ పోలీస్ అధికారిగా పేరు గాంచి ,డా.బి. అర్. అంబెడ్కర్ కోనసీమ జిల్లా నలుమూలల ప్రజా మన్ననలు పొందుతున్న డి.ప్రశాంత్ కుమార్ సిఐ ని అల్లవరం మండల పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి. హరీష్ సమక్షంలో కలిసి సాధనాల వెంకట్రావు, యాలంగి సత్యనారాయణ జిత్తుక సత్యనారాయణ, మంగం నాగభూషణం లు చేతులు మీదుగా దుస్సలువతో సత్కరించి ఫోటో మేమూంటో ద్వారా అభినందనలు తెలియజేసారు వారితో పాటు వడ్డి సత్యనారాయణ కాశి బాలయోగి తదితరులు ఉన్నారు. రాబోయే కాలంలో మరెన్నో ఉన్నత స్థాయి హోదాలను అధిరోహించాలని సమాజ హితం కోసం మరింతగా శ్రమించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసి దుర్గారావు అన్నారు.

# జీ.వీ.ఎం.సీ.కి.జాతీయ స్థాయి అవార్డు.







- విశాఖ నగర ప్రజల సహకారంతోనే పురస్కారం సాధన.
- ఉత్తమ ప్రజా అవగాహన కార్యక్రమం కేటగిరిలో ప్రథమ స్థానం.
- జీ.వీ.ఎం.సీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమా ర్.

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 22 :**

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా 2024 జాతీయ స్థాయి పురస్కారం "ఉత్తమ ప్రజా అవగాహన కార్యక్రమం"కేటగిరిలో ప్రథమ స్థానం మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు దక్కిందని, ముఖ్యంగా ఈ పురస్కారం విశాఖ నగర ప్రజల సంపూర్ణ సహకారంతోనే లభించిం దని జీ.వీ.ఎం.సీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. 2024 డిసెంబర్ 20 నుం డి 22వ తేదీ వరకు ఛత్తీస్గఢ్ రాష్ట్రం రాయపూ ర్ లో జరిగిన 46 వ ఆల్ ఇండియా పబ్లిక్ రిలే షన్స్ కాన్ఫరెన్స్ చతిస్గడ్ ఉప ముఖ్యమంత్రి విజయ శర్మ ప్రారంభోత్సవం చేయగా ,ఈ జాతీ య స్థాయి అవార్డును 21 వ తేదీ శనివారం ఈ కాన్ఫరెన్స్ లో ఫార్మర్ నేషనల్ ఎస్టీ కమిషన్ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ నందకు మార్ సాయి, పిఆర్ఎస్ఐ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ అజిత్ పాఠక్, నేషనల్ జనరల్ సెక్రెటరీ, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ డాక్టర్ పి.ఎల్.కె. మూర్తి నుండి జీవీఎంసీ కి దక్కిన ఈ జాతీయ స్థాయి అవార్డును జీవీఎంసీ తరఫున అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎన్.నాగేశ్వరరావు స్వీకరించడం జరి గిందని ఆదివారం జీ.వీ.ఎం.సీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలి పారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, పర్యావరణహితమైన, సుందర నగరంగా విశా ఖ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు జీ.వీ.ఎం.సీ అనేక కార్యక్రమాలను చేపడుతుందని, అందు లో భాగంగా 2023 వ సంవత్సరం నుండి ఇప్ప టివరకు జీ.వీ.ఎం.సీ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలైన ఎకో–వైజాగ్ , స్వచ్ఛ సర్వేక్షన్ , సీజనల్ వ్యాధులు నియంత్రణ,వ్యర్థాల విభజ న,హోమ్ కంపోస్టింగ్,కమ్యూనిటీ గార్డెనింగ్, నీటి పొదుపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిర్మూలన తదితర అంశాలపై విశాఖ నగర ప్రజలను చైతన్యపరుస్తూ, పలు అవగాహన కార్యక్రమాలలో పాల్గొనేలా వారిని భాగస్వా మ్యం చేస్తూ నిత్యం వారికి అవగాహన పరిచి నందుకుగానూ జివిఎంసి కు "ఉత్తమ ప్రజా అవగాహన కార్యక్రమం"కేటగిరిలో ప్రథమ స్థానం గా పి.ఆర్.ఎస్.ఐ గుర్తించి ఈ జాతీయ స్థాయి పురస్కారం అందించిందని,ఈ విషయ మై జీవీఎంసీ ప్రజా అవగాహన కార్యక్రమాలపై అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి కాన్ఫ రెన్స్ నందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వా రా వివరిస్తూ, ప్రసంగించిన అనంతరం ఎకో–వై జాగ్ కప్పులను అతిథులకు నిర్వాహకులకు బహుకరించారని కమిషనర్ తెలిపారు. జీ.వీ. ఎం.సీ నిత్యం చేపడుతున్న పలు అభివృద్ధి , ప్రజా అవగాహన కార్యక్రమాలకు ముఖ్యంగా విశాఖ నగర ప్రజలు , విశాఖ నగర మేయర్ , వార్డు కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లు, నివాసిత సంక్షేమ సంఘా లు, ఫిలిం సెలబ్రిటీలు, స్పోర్ట్స్ సెలబ్రిటీలు, ఎస్.హెచ్.జి మహిళలు, ఆర్పీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ– ప్రైవేటు సంస్థలు , విద్య సంస్థలు , ఎన్జీవో సంస్థలు సహకారం వలనే జీవీఎంసీ కి ఈ జాతీయ స్థాయి పురస్కారం లభించిందని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ పురస్కారం ప్రదానోత్సవ కార్యక్రమంలో పి.ఆర్.ఎస్.ఐ. నేషనల్ సౌత్ వైస్ ప్రెసిడెంట్ యు.ఎస్.శర్మ, రాయపూర్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ సాహిద్ అలీ, వైజాగ్ చాప్టర్ చైర్మన్ ఎం కె వి ఎల్ నరసింహ ( కాళీ) తదితరులు పాల్గొన్నారు.







# మండల లెవెల్ కిషోర్ వికాసం శిక్షణాకార్యక్రమం

**ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జీవి రమణి:–**

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 22:–**చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సంబంధించి మండలం లెవెల్ కిషోర్ వికాసం శిక్షణాకార్యక్రమం.23 తేదీ సోమవారం 10 గంటలకు నిర్వహిస్తున్నందున, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని జీవి రమణి తెలియజేశారు ఈ శిక్షణ కార్యక్రమం నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి, చింతపల్లి ఎంపీడీవో, ఎమ్మార్వో,అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్అధికారిణి,ఎంఈఓ,మ ండలం నందు గల 22 సచివాలయాలకు సంబంధించి సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్, స్కూల్ టీచర్,ఎ.ఎన్.ఎం, హెడ్ క్వార్టర్ అంగన్వాడి టీచర్, ఐసిడిఎస్ కార్యాలయం సిబ్బంది, యావన్మ%శీ%ది, ఈ కార్యక్రమంలో పాల్గొంటారు



# వీధి లైట్లు లేక చిమ్మ చీకట్లలో ముఠాదారి వీధి.

- విష సర్పాల సంచారంతో బెంబేలెత్తుతున్న స్థానికులు
- ప్రజా ప్రతినిధులు, అధికారుల చిన్న చూపు.

**చింతపల్లి పెన్ పవర్22:– డిసెంబర్ :–** ప్రజా ప్రతినిధులు, అధికారుల చిన్నచూపుతో మండల కేంద్రంలోని ముఠాదారి వీధిలో గడచిన కొన్ని మాసాలుగా వీధి లైట్లు లేక చిమ్మ చీకట్లో మగ్గుతుంది. ఒకప్పుడు ముఠాదార్లు, ఉద్దండులైన రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రముఖ పత్రికలకు సంబంధించి పాత్రికేయులు ఉండే ఈ వీధిలో నేడు పరిస్థితులు అందుకు భిన్నంగా తయారయ్యాయి. ఈ క్రమంలో ముఠాదారి వీధిలో తలెత్తిన సమస్యలు పరిష్కరించాలంటూ పలు సర్వసభ్య సమావేశాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ అటు ప్రజాప్రతినిధులు గానీ, ఇటు అధికారులు గానీ నేటికీ స్పందించలేదు సరి కదా, కనీసం వీధిలైట్లు వేయడంలోనూ నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఒకప్పుడు దేదీప్యమానంగా వెలుగొందిన ముఠాదారు వీధి నేడు సాయంత్రం అయితే చాలు వీధిలైట్లు లేక వెలవెలబోతుంది. పూరి గుడిసెలు, పాడుబడ్డ గృహాలు, అర్థంతరంగా నిలిచిపోయిన భవన నిర్మాణం తో పాటు వీధికి సమీపంలోనే సాగులో లేని గరువు (చేను) ఉండడంతో విష సర్పాల సంచారం అధికంగా ఉంది. దీంతో స్థానికులు వీధిలైట్లు లేకపోవడంతో రాత్రిపూట విష సర్పాల బెడదతో బిక్కు బిక్కుమంటూ గడపవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ముఠా దారి వీధిలో వీధిలైట్లు వేయడంతోపాటు, ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన విద్యుత్ స్తంభాల నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు గణితంలో పోటీలు



**నర్సీపట్నం, పెన్ పవర్ (డిశెంబర్ 22) :**గురు డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు గణితంలో పోటీలు నిర్వహించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి.సహదేవుడు చేతుల మీదుగా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సహదేవుడు మాస్టారు మాట్లాడుతూ విద్యార్థులందరూ గణితం పట్ల ఆశక్తిని పెంచుకోవాలన్నారు. చిన్న వయస్సులోనే గణితంలో అద్భుతాలు చేశారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆ మహనీయుని జయంతిని గుర్తు చేస్తూ విద్యార్థులకు గణితంలో పోటీలు నిర్వహించిన గురు డిఫెన్స్ అకాడమీ యాజమాన్యాన్ని అభినందించారు. సహదేవుడు మాస్టారును అకాడమీ యజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురు డిఫెన్స్ అకాడమీ కరస్పాండెంట్ ఎల్.నరసింహారావు, సాంబశివరావు, బి.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులారా స్పందించండి... ప్రభుత్వానికి చెడ్డ పేరు తేకండి

- పార్వతీపురం పట్టణ రోడ్డులకు మరమ్మత్తులు చేపట్టండి
- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నిబద్ధతకు అనుకూలంగా పనిచేయండి



**కురుపాం / పార్వతీపురం: పెన్ పవర్, (డిసెంబర్-22)** అధికారులారా స్పందించండి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు రాకండి అని తెలుగుదేశం పార్టీ పార్వతీపురం నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ వంగల దాలి నాయుడు కోరారు. ఆదివారం ఆయన పార్వతీపురం రాయగడ రోడ్డు లో ఏర్పడిన గోతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. వారి నిబద్ధతకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. ఉదాహరణకు ఇటీవల ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ పార్వతీపురం మన్యం జిల్లాలోని గిరి శేఖర్ గ్రామాలను పర్యటించే విధానాన్ని గుర్తు చేశారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధికి, వైసిపి చేసిన ధ్వంసాన్ని పూడ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అయినప్పటికీ పార్వతీపురం లో కొన్ని శాఖల అధికారులు ఇంకా వైసీపీ పాలనలో పని చేసినట్లే చేస్తున్నారని ఆరోపించారు. పార్వతీపురం నుండి ఒడిస్సా రాయగడ కు వెళ్లే కురుపాం నియోజకవర్గం పరిధిలో గల పెద్దపెద్ద రహదారి గోతులకు మరమ్మత్తులు చేపట్టిన అధికారులు పార్వతీపురం పట్టణంలో మాత్రం ఎందుకు గోతులకు మరమ్మతులు చేపట్టడం లేదని ప్రశ్నించారు. రాయగడ రోడ్డు లోని చెత్త డంపింగ్ యార్డ్ తో పాటు, హీరో షోరూం ప్రాంతంతోపాటు భారత భవనం వీధి, పాత బస్టాండు, టౌన్ రైల్వే స్టేషన్ ఫ్లైఓవర్, బైపాస్ రోడ్డు, సాయిబాబా గుడి తదితర నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలలో పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయన్నారు. వాటికి మరమ్మత్తులు చేపట్టుకుపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆయా ప్రమాదాల్లో పలువురు గాయపడుతున్నారన్నారు. గతంలో మృత్యువాత పడిన సంఘటనలు కూడా లేకపోలేదన్నారు. అయినప్పటికీ ఆయా శాఖల అధికారులు స్పందించకపోవడం పట్ల ఆయన విస్మయాన్ని వ్యక్తం చేశారు. రోడ్డు గోతుల వలన ప్రమాదాలు జరుగుతున్నాయంటూ ఇటీవల సిపిఎం పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు గోతులపై నిరసన తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ అధికారుల్లో ఇసుమంత స్పందన కూడా లేదన్నారు. చిన్న చిన్న పనులకే ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని హితవు పలికారు. అలాగే ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు చేత ప్రభుత్వాన్ని విమర్శించే పరిస్థితి తీసుకురావద్దన్నారు. తక్షణమే ఆయా శాఖ అధికారులు స్పందించి పార్వతీపురం పట్టణ రోడ్డులో ఏర్పడిన గోతులకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆయన కోరారు.

# గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసం 465 జిఒ అమలు చేయాలి

- ఉమ్మడి విశాఖజిల్లా గ్రామీణ వైద్యుల సంఘం డిమాండ్



**నర్సీపట్నం, పెన్ పవర్ (డిశెంబర్ 22) :**ఉమ్మడి విశాఖజిల్లా, నర్సీపట్నంలో గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొప్పన రామారావు, ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు బొప్పన లక్ష్మణరావులు మాట్లాడుతూ సుమారు ఏడు దశాబ్దాలుగా పట్టణ, మురికి వాడల్లో, గ్రామీణ ప్రాంతాలలో క్వాలిఫైడ్ వైద్యులు అందుబాటులో లేని మారుమూల గ్రామాల్లోని వైద్యులుగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా తమ వంతు పాత్ర వహిస్తున్నామన్నారు. ఏ విధమైన లాభాపేక్ష లేకుండా సామాజిక సేవే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసం గతంలో తెలుగుదేశం ప్రభుత్వము విడుదల చేసిన 465 జిఓ ను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నర్సీపట్నం డివిజన్ కేంద్రంలో తమ సంఘానికి అవసరమైన భవనం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ మేరకు శాసన సభాదిపతి అయ్యన్నపాత్రుడును కోరామన్నారు. గ్రామీణ వైద్యులకు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. నర్సీపట్నం డివిజన్ అధ్యక్షుడు నిద్ర అప్పలనాయుడు సమావేశంలో గ్రామీణ వైద్యుల సమస్యలపై మాట్లాడారు. ఈ కార్ర్యమంలో జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు మోహనరావు, కుమారస్వామి, వెంకటరావు, నూకరాజులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్ర పితామహుడు... శ్రీనివాస రామానుజన్



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 22:** గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ అంటూ పలువురు వక్తలు ఆయనను కొనియాడుతూ స్మరించుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కొయ్యూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు -2 లో ప్రధానోపాధ్యాయులు దట్టెం బాలమురళీకృష్ణ, హెచ్ డబ్ల్యుఓ దుమంతి వేణు, పలువురు పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్క విద్యార్థి శ్రీనివాస రామానుజన్ యొక్క జీవిత చరిత్రను తెలుసుకుని, ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం...





**కురుపాం / జియ్యమ్మ వలస, పెన్ పవర్, డిసెంబర్- 22:**నిన్న జరిగిన విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఇద్దరు అన్నదమ్ములు కుటుంబం శిఖబడి గ్రామానికి చెందిన వైకుంఠం శ్రీనివాసరావు, వైకుంఠం సింహాచలం మరణించినందున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడానికి వచ్చిన జియ్యమ్మవలస మండల ప్రెసిడెంట్ బొంగు సురేష్ ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసరామారావు నాయుడులి గారు, సింగనాపురం సర్పంచ్ మరడాన దాలి నాయుడు గారు, అల్లువాడ సర్పంచ్ బొంగు పరిసి నాయుడు గారు, గవరంపేట నీటి సంఘం అధ్యక్షులు దత్తి వెంకట్ నాయుడు గారు, మరణించిన వ్యక్తుల కుటుంబానికి పరామర్శించడం జరిగింది. అన్ని విధాలా కుటుంబ సభ్యులను ఆదు కుంటామని బరోసనిచ్చారు...ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# మంచినీటి పైపులైను కొళాయి పనులను ప్రారంభించిన సర్పంచ్







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 22:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం లకవరపు పేట పంచాయతీ కే.కొడిసింగి గ్రామంలో జడ్పిటిసి మరియు పంచాయతీ నిధులతో ఏర్పాటుచేసే మంచినీటి పైప్ లైన్, కుళాయిల పనులను స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్,ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల మంచినీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని జడ్పిటిసి మరియు పంచాయతీ నిధులతో మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీంతో గ్రామంలో మంచినీటి సమస్యలు తీరుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధర్,గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస్ రామానుజన్ జయంతి...



**కురుపాం: పెన్ పవర్, డిసెంబర్- 22:**గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు అపూర్వమైన విజయాలు సాధించాలని కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట శంకర రావు అన్నారు. గణితంలో అసంఖ్యాక ఆవిష్కరణలతో భారతదేశం గర్వించదగ్గ మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర రావు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకుల జగదీశ్వర రావు, సంతోష్ కుమార్ పండా, బరాటం ప్రకాష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

- గణితశాస్త్ర మేధావి రామానుజన్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి.
- శారదానికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ మత్స్యరాజు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్22.**భారత గణిత మాంత్రికుడు, మహా మేధావి, శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ 136 జయంతి వేడుకను ముంచంగిపుట్టు శారదానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సిబ్బంది ఆదివారం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటాని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ మత్స్య రాజు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం డిసెంబర్ 22వ తేదీన "మ్యాథమెటిక్స్ డే" జరుపుకుంటున్నామని, భారతదేశానికి పేరు తెచ్చిన గొప్ప మేధావి శ్రీనివాస రామానుజన్ అన్నారు. రామానుజన్ తమిళనాడులో 1887 డిసెంబర్ 22వ తేదీన జన్మించారని, 1892లోనే కుంభకోణంలోని ఒక వీధి బడిలో ప్రాథమిక విద్యను ప్రారంభించాడని, " పువ్వు పుట్టగానే పరిమళిస్తున్నట్లుగా" చిన్ననాటనే గణితంలో మేధావిగా గుర్తించబడ్డాడు. విద్యార్థి దశలోనే గణితం పట్ల చూపిన ప్రావీణ్యత వల్ల ఈనాడు సూపర్ కంప్యూటర్లను తలదన్నే మేధశక్తి వంతుడుగా అతనికీ గుర్తింపు లభించిందని అన్నారు. గణితంలో ఆర్యభటరకుడు భాస్కరా చార్యులు తర్వాత గొప్ప మేధావి గా చెప్పుకోవాలి అన్నారు. విద్యార్థులు గణిత శాస్త్రపితామహుడు శ్రీనివాస రామానుజన్ను ఆదర్శంగా తీసుకొని ఇప్పటినుండి గణిత పరిజ్ఞానం పట్ల మక్కువ చూపించాలని, జీవితంలో ప్రతి అంశాన్ని సులువుగా నేర్చుకుని కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ దొన్ను, బి ఉషారాణి, ఎం రత్నకుమారి, బి ఝాన్సీ రాణి, బి మణికి, సిహెచ్ సుస్మిత, బి సంగీత, వి కావ్య, పి లక్ష్మి, ఏ కవిత, కె ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (AISF)

- లోకేష్ రెడ్ బుక్ లో విద్యార్థులు
- ఎదుర్కొంటున్న సమస్యలు పొందిపరచలేదా.
- పెండింగ్ లో ఉన్న 3580 కోట్ల ఫీజు రియంబ ర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి.
- ప్రైవేట్ కళాశాలల పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చెయ్యాలి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్లో పెం డింగ్లో ఉన్న మెస్ బిల్లు విడుదల చేయాలి




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 22 :** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విశాఖ జీ.వీ.ఎం.సీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్ట డం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఫణింద్ర కుమార్, విశా ఖ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు మాట్లాడు తూ యువగళం పాదయాత్రలో విద్యార్థులకు మోసపూరిత హామీలు ఇచ్చి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రైవేట్ కళాశాలలో పీజీ చదువుతున్న విద్యార్థులకు 77 తో ఫీజు రీయంబర్స్మెంట్ రాక చదువు మధ్యలోనే ఆపే సే పరిస్థితి దాపురించిందని మేము అధికారం లోకి రాగానే జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఉపశమనం కలిగిస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి పూర్తిగా విద్యా ర్థుల్ని మోసం చేస్తుందని అన్నారు. అలాగే ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ 3,850 కోట్లు పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు తమ సర్టిఫి కెట్స్ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. లోకేష్ రెడ్ బుక్ లో విద్యా ర్థుల సమస్యలు పొందుపరచలేదని కేవలం ప్రతిపక్ష నాయకుల పై కక్ష సాధింపుల విషయా లను మాత్రమే పొందుపరిచారని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన విద్యార్థుల సమస్య లు మాత్రం పరిష్కారం అవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి,శేఖర్, ఆంధ్ర యూనివర్సిటీ కార్యదర్శి జే.అ భిషేక్, జిల్లా నాయకులు మౌనిక, శివరాజ్ కుమార్, నెహేమియ,కిరణ్, హరి, పవన్ కళ్యా ణ్, ఆదర్శ్ ,అభి,గణేష్ తదితరులు పాల్గొ న్నారు.

# ఘనంగా సండే స్కూల్ సెమీ క్రిస్మస్ ఫెస్ట్



**గాజువాక: పెన్ పవర్, డిసెంబర్ 22:**పారిశ్రామిక ప్రాంతం గాజువాకలో క్రిస్మస్ సందడి మొదలైంది.పట్టణంలోని చర్చిలు,ప్రార్థనా మందిరాలు ప్రత్యేక అలంకరణను సంతరించుకున్నాయి.కొత్త గాజువాక బీసీ రోడ్ లోని యునైటెడ్ బాప్టిస్ట్ చర్చిలో సంఘం అధ్యక్షుడు పుచ్చా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం చిన్న పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.క్రిస్మస్ సందేశాన్ని తెలియజేసే నృత్యాలతో అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బిఎస్ఎస్ఎన్ మనోహర్,కోశాధికారి ఎబ్బెయ్ మోసెస్,ఉపాధ్యక్షుడు పి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ అంటే మతం కాదు ధర్మం - గాయత్రి స్వామి



**గాజువాక: పెన్ పవర్, డిసెంబర్ 23:** లంకా మైదానంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ మహాసభ జరిగింది. ముఖ్య అతిథిగా గాయత్రి స్వామి

బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ,బాస్కరబట్ల ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ అంటే మతం కాదని ధర్మం అని అన్నారు. సనాతన హిందూ ధర్మం పరిరక్షణ కోసం విశ్వహిందూ పరిషత్ ఇటువంటి సమావేశం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. హిందూ ఆలయాలపై వచ్చిన ఆదాయాన్ని ఆలయాల అభివృద్ధికి వినియోగించాలని అన్నారు. జనవరి 5న విజయవాడలో జరుగబోయే రాష్ట్ర స్థాయి హైందవ శంఖారావం సభకు అందరూ కుటుంబ సమేతంగా తరలి రావాలన్నారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ నాయకులు సత్యనారాయణ,బాటా శ్రీను,కృష్ణ,సంతోష్,సిరసపల్లి నూకరాజు,దీనంకొండ కృష్ణంరాజు,జిలకర్ర రమణ,భువనేశ్వరి ,పావని,రోహిణి,జగదీష్,రంగనాయకులు ,వీర్రాజు,రామకృష్ణ ,శ్రీనివాస్,శ్రీరామమూర్తి,మహేష్,ఆర్.ఎస్.ఎస్ , విశ్వహిందూ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడి హత్యకు సుపారీ ఇచ్చిన తండ్రి!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎంతో ప్రేమతో పెంచిన కుమారుడిని అంతం చేయమని ఓ తండ్రి సుపారీ ఇచ్చాడు. వ్యసనాలకు బానిసైన కుమారుడి నుంచి తన కుటుంబాన్ని రక్షించుకోడానికి పేగు బంధాన్ని తెంచుకోవడం ఒక్కటే మార్గమని భావించాడు. ఆలోచన వచ్చిందే తడువుగా ఇద్దరు వ్యక్తులకు సుపారీ ఇచ్చి కుమారుడిని కాటికి పంపాడు. సంఘటన జరిగిన 20 రోజులుకు పశువుల కాపరుల ద్వారా శవం వెలుగుచూడటంతో అసలు విషయం బయటపడింది.

కసాయిగా మారిన కుమారుడిని చంపేయాలని నిర్ణయించుకున్న తండ్రి స్టోరి ఇది. చిత్తూరు జిల్లా పుంగనూరులో బయటపడిన గుర్తు తెలియని శవం కేసులో సంచలన విషయం వెలుగుచూసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం కోళ్లబైలు పంచాయతీ దిగువ మామిడి గుంపలపల్లెకు చెందిన గంగులరెడ్డి, నారాయణమ్మలకు ఇద్దరు కుమారులు. ఇందులో చిన్న కుమారుడు పేరు సోమశేఖర్ రెడ్డి. వ్యసనాలకు బానిసైన సోమశేఖర్ రెడ్డి వేధింపులు భరించలేక పదేళ్ల క్రితమే భార్య, ఐదేళ్ల కుమారుడు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ కేసులో సోమశేఖర్ రెడ్డితోపాటు అతడి తండ్రి జైలుకు వెళ్లివచ్చారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత సోమశేఖర్ రెడ్డిలో సైకోయిజం మరింత పెరిగిపోయింది. గ్రామంలో కనిపించిన ప్రతి ఒక్కరితో గొడవలకు దిగడం, మద్యం తాగేందుకు డబ్బులిమ్మంటూ తల్లిదండ్రులను కొట్టడం పరిపాటిగా మారింది. అతడి ప్రవర్తనను భరించలేక సోదరుడు తన భార్య, పిల్లలతో వేరే ఊరు వెళ్లిపోయాడు. చిన్న కొడుకు ఎంత సతాయిస్తున్న కన్న పేగు బంధంతో ఆ తల్లిదండ్రులు ఇన్నాళ్లు ఓర్చారు. ఐతే నానాటికి సోమశేఖర్ రెడ్డి టార్చర్ పెరిగిపోవడంతో అతడిని చంపేయాలని తండ్రి గంగుల్ రెడ్డి నిర్ణయించుకున్నాడు.

కుమారుడి వేధింపుల నుంచి బయటపడేందుకు హత్య చేయించాలని భావించిన గంగుల్ రెడ్డి పుంగనూరు మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులను మాట్లాడుకున్నాడు. సుపారీగా 40 వేల రూపాయలకు మాట్లాడుకున్నాడు. ఇందులో 30 వేలు అడ్వాన్సా ఇచ్చాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం 20 రోజుల క్రితం సోమశేఖర్ రెడ్డిని క్రిష్ణాపురం సమీపంలోని బోయకొండ అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి మందు తాగించి హత్య చేశారు. అనంతరం శవాన్ని అక్కడే వదిలేసి వచ్చేశారు. అడవిలో దుర్వాసన వస్తుండటంతో అటుగా వచ్చిన పశువుల కాపరులు శవాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అసలు విషయం బయటపడింది.

# పుష్ప ఇష్యూలో ఎర్రన్న ఎంట్రీ... సర్కార్ పై ఫైర్!




**హైదరాబాద్ పెన్ పవర్:** "పుష్ప-2" సినిమా బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన వ్యవహారం ఇప్పుడు పెను ప్రకంపనలు సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో అల్లు అర్జున్ అరెస్ట్, విడుదల అనంతరం వ్యవహారం కాస్త చల్లబడింది అనిపించిందనే కామెంట్లు వినిపించిన నేపథ్యంలో... శనివారం సాయంత్రం తర్వాత లెక్క ఒక్కసారిగా మారిపోయిందని అంటున్నారు. శనివారం తెలంగాణ అసెంబ్లీ అక్బరుద్దీన్ విషయాన్ని లేవనెత్తుతూ తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. అనంతరం రేవంత్ రెడ్డి తనదైన శైలిలో విషయాన్ని సవివరంగా వివరిస్తూ కీలక వ్యాఖ్యలు చేయడం.. అనంతరం అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి క్యారెక్టర్ అసాసినేషన్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేయడం జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో సీపీఐ నారాయణ స్పందించారు. అవును... 'పుష్ప-2' బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన వ్యవహారం, తదనంతర పరిణామాలు తీవ్రస్థాయిలో రాజకీయ రంగు పులుముకున్నాయని అంటున్న వేళ సీపీఐ నేత నారాయణ స్పందించారు. ఇందులో భాగంగా... పుష్ప-2 బినిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన చాలా ఘోరమని నారాయణ అన్నారు. ఈ సందర్భంగా తొక్కిసలాటలో రేవంతి అనే మహిళ చనిపోవడం పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామని.. తీవ్రంగా గాయపడిన ఆమె కుమారుడు శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాకు టిక్కెట్ రేట్లు పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా... పుష్ప సినిమా ఎర్ర చందనం స్మగ్లిం గ్ చేసుకోవాలని సందేశం ఇస్తోందా..? అని ప్రశ్నించిన నారాయణ.. స్మగ్లింగ్ తో పాటు అసభ్యకరమైన పాటలు అందులో పెట్టారని.. ప్రభుత్వానికి సిగ్గులేకుండా టిక్కెట్లు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చిందని.. అదేమన్నా సమాజానికి ఉపయోగపడే సినిమానా..? అని నిలదీశారు!

అసలు ఇలాంటి వాటికి ప్రభుత్వం ఎందుకు అనుమతి ఇస్తుందని ప్రశ్నిస్తూ.. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని.. భవిష్యత్తులో ఇలా జరగకుండా ఉండేందుకు సినిమా వర్గాలు, రాజకీయ నేతలు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నారాయణ సూచించారు. కాగా.. పుష్ప-2 ఘటనపై ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఆగ్రహం, ఆవేదన కలగలిపిన కామెంట్లు వినిపిస్తున్నాయని అంటున్న నేపథ్యంలో... వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయని నారాయణ అంటున్నారు.

# బిగ్ బ్రేకింగ్... అల్లు అర్జున్ ఇంటిపై ఓయూ జేఏసీ అటాక్!



**హైదరాబాద్ పెన్ పవర్:** 'పుష్ప-2' బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన ఘటనపై శనివారం అసెంబ్లీలో రేవంత్ రెడ్డి స్పందిస్తు కీలక వ్యాఖ్యలు చేసిన అనంతరం.. సంధ్య థియేటర్ లోని తొక్కిసలాట ఘటన మరోసారి మరింత చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. పైగా.. ఆ బాలుడి కుటుంబానికి అల్లు అర్జున్ చేస్తానన్న ఆర్థిక సాయం చేయలేదనే చర్చ తెరపైకి రావడం మరింత కీలకంగా మారింది. మరోపక్క... ఆ తొక్కిసలాటకు అల్లు అర్జున్ వ్యవహారశైలే కారణం అని.. అంత జరిగినా మళ్లీ రోడ్ షో చేసుకుంటూ వెళ్లారంటూ అసెంబ్లీ సీఎం వ్యాఖ్యానించిన తర్వాత వ్యవహారం మరింత వేడెక్కిందని అంటున్నారు. ఈ సమయంలో అల్లు అర్జున్ ఇంటిపై దాడి జరిగింది. ఈ మేరకు ఓయూ జేఏసీ నాయకులు.. అల్లు అర్జున్ ఇంటిని ముట్టడించారు. అవును... సంధ్య థియేటర్ ఘటన అనంతర పరిణామాల్లో భాగంగా.. శనివారం అసెంబ్లీ వేదికగా సంచలన విషయాలు తెరపైకి రాగా.. ఆదివారం ఉస్మానియా యూనివర్శిటీ (ఓయూ) జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు సినీ హీరో అల్లు అర్జున్ ఇంటిని ముట్టడించారు. ఇప్పుడు ఈ విషయం మరో హాట్ టాపిక్ గా మారింది. ఈ సందర్భంగా.. ఆదివారం అల్లు అర్జున్ ఇంటిపై రాళ్లు రువ్విన జేఏసీ నాయకులు.. రేవతి, శ్రీతేజ కుటుంబానికి న్యాయం చేయడంలో అల్లు అర్జున్ విఫలమయ్యారని వారు ఫ్లకార్డ్స్ తో నిరసనకు దిగారు. ఇంటి రిటర్నింగ్ వాల్ పైకి ఎక్కి.. రాళ్లు విసిరారు, పూలకుండీలు ధ్వంసం చేశారు. ఇంటిపైకి టమాటాలు విసిరారు. దీంతో... తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడిందని అంటున్నారు. అనంతరం ఇంటి ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఇంటి బయట అల్లు అర్జున్ కుటుంబ సభ్యులు ఎవరూ కనిపించలేదు. మరోపక్క.. జేఏసీ నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగిందని తెలుస్తోంది. ఈ సమయంలో అల్లు అర్జున్ ఇంటి లోపలికి వెళ్లే ప్రయత్నం చేసిన విద్యార్థులను అడ్డుకున్న పోలీసులు... విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

# హనీట్రాప్.. బతికుండగానే కాలువలో పడేశారు..!



**హైదరాబాద్ పెన్ పవర్:** కూతురుపై ఉన్న మమకారం.. కిడ్నాప్ చేశారన్న కోపంతో హనీట్రాప్ చేశారు. ఇంకేముంది ఆ వ్యక్తిని బతికుండగానే బండ రాయి కట్టి కాలువలో పడేశారు. భర్తతో కలిసి ఓ మహిళ ఈ దారుణానికి పాల్పడింది. చివరకు అరెస్టయి జైలు పాలు కావాల్సి వచ్చింది.

2023 మార్చి నెలలో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్ కనిపించడం లేదని అతని బంధువులు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే.. ఏడాదిన్నర తరువాత హత్యకు గల కారణాలు.. హత్య చేసిన వ్యక్తుల పేర్లు బయటకువచ్చాయి. ఈ హత్యోదంతం ఓ సినిమాను తలపించేలా చోటుచేసుకుంది. చివరకు పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపించారు.

హైదరాబాద్‌లోని నిజాంపేట్‌కు చెందిన కుమార్(30) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా మైలవరానికి చెందిన ఓ కారు డ్రైవర్ తన భార్య, కూతురుతో కలిసి జగద్గిరిగుట్టలో ఉంటున్నాడు. ఆయన కూతురు ఏడో తరగతి చదువుతోంది. ఆ బాలికను గతేడాది ఆటో డ్రైవర్ తీసుకెళ్లి యూసుఫ్‌గూడోని ఓ గదిలో బంధించాడు. లైంగికదాడికి యత్నించగా.. ఆమె తప్పించుకుని పారిపోయింది. బాలానగర్ పోలీసుల కంట పడింది. అనాథనని చెప్పడంతో వారు ప్రత్యేక శిబిరానికి తీసుకెళ్లారు. మరోవైపు.. బాలిక కోసం తల్లిదండ్రులు వెతికారు. అయినా ఆమె ఆచూకీ వారికి లభించలేదు. కరోనా సమయంలో ఆమె కోసం కొనుగోలు చేసిన ల్యాప్‌టాప్‌ను పరిశీలించారు. స్నాప్ చాట్‌లో ఉన్న ఓ ఫోన్ నంబర్‌ను గుర్తించారు. అది ఆటో డ్రైవర్ కుమార్‌ది అని తేలింది.

కుమారే తమ కుమార్తెను కిడ్నాప్ చేశాడని ఆ తల్లిదండ్రులు అనుమానం పెట్టుకున్నారు. దాంతో బాలిక తల్లి స్నాప్‌చాట్‌లో ఓ ఐడీని క్రియేట్ చేసుకుంది. హనీట్రాప్ చేసి ఆ యువకుడిని మియాపూర్ వరకు రప్పించింది. ఆ వెంటనే ఆ బాలిక తల్లిదండ్రులు కుమార్ మీద దాడికి పాల్పడ్డారు. కారులో కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి తమ కుమార్తె సమాచారం కోసం ఆరా తీశారు. దాంతో వాళ్ల కూతురు తన నుంచి తప్పించుకుని పోయిన విషయాన్ని డ్రైవర్ ఆ పేరెంట్స్‌కు చెప్పాడు. అనంతరం ఆ దంపతులు కుమార్‌పై దాడికి పాల్పడ్డారు. ఆ దెబ్బలను భరించలేక అతను అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఆ వెంటనే అతడిని కారులో సూర్యాపేట వైపు తీసుకెళ్లి కాళ్లు చేతులు కట్టిపడేసి పెద్ద బండరాయి కట్టి బతికుండగానే నాగార్జున సాగర్ ఎడమ కాల్వలో పడేశారు. దాంతో కుమార్ చనిపోయాడు. కుమార్ మిస్సింగ్‌పై బోరబండ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ తరువాత కారు డ్రైవర్ కుమార్తె వారి వద్దకు చేరుకుంది. మరోవైపు.. కుమార్ ఆటోను ఆ కారు డ్రైవర్ వాడుతున్నాడు. దానిని అతని బంధువులు గుర్తించారు. వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కేసు అసలు విషయం వెలుగుచూసింది. సూర్యాపేట జిల్లా కోదాట పోలీసులు గుర్తు తెలియని మృతదేహం ఎముకలను డీఎన్ఏ టెస్టుల కోసం పంపించారు. బోరబండ పోలీసులు ఆ దంపతులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 'పుష్ప'ను వెంటాడుతున్న కోమటిరెడ్డి...
# తెరపైకి చిరంజీవి టాపిక్!



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ అసెంబ్లీలో శనివారం రోజు "పుష్ప-2" బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై సంచలన చర్చ జరిగిన నేపథ్యంలో... అక్బరుద్దీన్ లేవనెత్తడం, రేవంత్ రెడ్డి విచురుచుకుపడిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా దీనిపై స్పందించిన కోమటిరెడ్డి.. అసెంబ్లీ వెలుపలా "పుష్ప"ని వెంటాడుతున్నట్లునారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. అవును... శనివారం అసెంబ్లీలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యల అనంతరం స్పందించి కీలక వ్యాఖ్యలు చేసిన సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. దాని కొనసాగింపుగా అన్నట్లుగా శ్రీతేజ్ ను పరామర్శించిన తర్వాత.. అనంతర తాజాగా మీడియాతో మాట్లాడుతూ పలు కీలక విషయాలు ప్రస్థావించారు. ఈ సందర్భంగా చిరంజీవి టాపిక్ కూడా తెరపైకి తెచ్చారు. ఇందులో భాగంగా... అసెంబ్లీలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యల అనంతరం, అదే రోజు మీడియా ముందుకు వచ్చిన అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలపైనా కోమటిరెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా.. అల్లు అర్జున్ వెంటనే క్షమాపణలు చెప్పాలని కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బతీశారంటూ సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడిగా మాట్లాడటం సరికాదని అన్నారు.

ఇంత జరిగాక కూడా తాను ఏ తప్పూ చేయలేదని అల్లు అర్జున్ అనడం సరికాదని చెప్పిన కోమటిరెడ్డి... అంటే సీఎం అసెంబ్లీలో మాట్లాడింది అబద్ధమా..? అని ప్రశ్నించారు. పోలీసుల నుంచి సమాచారం అంతా తీసుకున్న తర్వాతే సీఎం అసెంబ్లీలో మాట్లాడారని.. సీఎం మాట్లాడిన వాటిని కూడా అల్లు అర్జున్ తప్పుబడతారా అని అన్నారు. ఇదే సమయంలో... ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ను పరామర్శించేందుకు లీగల్ టీం ఒప్పుకోలేదని చెప్పడం హాస్యాస్పదం అని చెప్పిన కోమటిరెడ్డి.. అల్లు అర్జున్ సీఎంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అన్నారు! ఈ సందర్భంగా... అనుమతి లేకుండా అల్లు అర్జున్ థియేటర్ కు వచ్చారని.. తన వద్ద ఆధారలు ఉన్నాయని తెలిపారు. అదేవిధగా... ఈ ఘటనను రాజకీయం చేయొద్దని.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. ఈ నేపథ్యంలోనే.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను చిరంజీవి వెళ్లి పరామర్శించి ఉండాల్సింది అని చెప్పిన కోమటిరెడ్డి... చిరంజీవి ఆస్పత్రికి వెళ్లి బాలుడిని పరామర్శించి, రేవతి భర్తకు ధైర్యం చెప్పాల్సిందని అన్నారు!

# అప్పు ఇస్తే పదేళ్ల జైలు, రూ.కోటి జరిమానా కేంద్రం కొత్త చట్టం




**హైదరాబాద్ పెన్ పవర్:** అప్పు చేయడం తప్పు కావొచ్చు. కానీ, ఇప్పుడు అప్పులివ్వడమూ నేరం కిందే చూస్తారు. అప్పులిచ్చినందుకు గాను కనీసం పదేళ్ల జైలు శిక్ష పడేలా కేంద్రం కొత్త చట్టం తీసుకువస్తోంది. ఆన్ లైన్ మోసాలు, అధిక వడ్డీ వేధింపులను అరికట్టేందుకు కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. కొద్ది సంవత్సరాలుగా అనుమతిలేని ఆన్ లైన్ యాప్స్ ఆగడాలు ఎక్కువవుతున్నాయి. ఆన్ లైన్లో చిన్నచిన్న మొత్తాలు అప్పుగా ఇచ్చి అధిక వడ్డీకింద వంద రెట్లు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నాయి. ఎవరైనా చెల్లించలేకపోతే ఫోన్లో ఉండే కాంటాక్స్, ఇమేజెస్ తీసుకుని అసభ్య సందేశాలు పంపడం, ఫొటోలు మార్ఫింగ్ చేసి వేధించడం ఎక్కువైంది. ఈ ఆన్ లైన్ రుణదాతల దుష్ప్రవర్తనకు చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇటీవల విశాఖ జిల్లాలో ఒక నవ వరుడు తన భార్య ఫొటోను మార్ఫింగ్ చేయడాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా ఇటీవల ఎక్కువైపోయాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ దారుణాలను ఆపేందుకు పకడ్బందీ చట్టం తీసుకురావాలని నిర్ణయించింది. కేంద్రం తీసుకొస్తున్న ఈ సరికొత్త చట్టం ద్వారా అనుమతి లేకుండా భౌతికంగా లేదా డిజిటల్ రూపంలో రుణాలివ్వడం నేరంగా పరిగణిస్తారు. ఇలా రుణాలిచ్చేవారికి 10 ఏళ్ల వరకు జైలు శిక్షతోపాటు రూ.కోటి జరిమానా విధించేలా కొత్త బిల్లును ప్రతిపాదిస్తున్నారు.

అనియంత్రిత రుణ కార్యకలాపాలను నిషేధించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆర్బీఐ 2021లోనే ప్రతిపాదించింది. వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ఈ చట్టం చాలా అవసరమని అప్పట్లోనే అభిప్రాయపడింది. ఆర్బీఐ లేదా ఇతర నియంత్రణ అధికారం ఉన్న సంస్థల అనుమతితోనే ఫైనాన్స్ వ్యాపారం చేసేందుకు అనుమతించాలని ప్రభుత్వానికి ప్రతిపాదించింది. నియంత్రిత రుణాలకు సంబంధించిన ఏ చట్టం పరిధిలోకి రాని భౌతిక, డిజిటల్ లేదా ఇతర మార్గాల్లో నిర్వహించే రుణ కార్యకలాపాలను (బంధువులకిచ్చే రుణాలు మినహా) అనియంత్రిత రుణ వ్యాపారంగా గుర్తించాలని బిల్లులో ప్రతిపాదించారు. ప్రభుత్వ సంస్థల అనుమతి లేకుండా రుణాలిచ్చే వారికి కనీసం రెండేళ్ల నుంచి ఏడేళ్ల జైలు శిక్షతోపాటు రూ. రెండు లక్షల నుంచి రూ.కోటి వరకు జరిమానా విధించాలని బిల్లులో ప్రతిపాదించారు. అదేవిధంగా రుణ గ్రహీతలను వేధించడం, అనైతిక పద్ధతుల్లో బకాయిల రికవరీకి ప్రయత్నిస్తే మూడేళ్ల నుంచి పదేళ్ల జైలు శిక్ష విధించాలని భావిస్తోంది.

ఈ బిల్లు చట్టం రూపం దాల్చితే ఆన్ లైన్ రుణ యాప్స్ కు అడ్డుకట్ట వేయొచ్చని భావిస్తున్నారు. గూగుల్ ప్లేస్టోర్లో చాలా యాప్స్ రుణాలిచ్చేందుకు ప్రభుత్వ అనుమతి తీసుకోలేదు. ఇలాంటి వాటిని గుర్తించి తొలగించాలని కేంద్రం గతంలోనే ఆదేశాలిచ్చింది. దీంతో 2022 -23 మధ్య సుమారు 2,200 మోసపూరిత యాప్స్ ను గూగుల్ డిలీట్ చేసింది. ఇంకా కొందరు మోసపూరిత పేర్లతో రుణాలిస్తామని అమాయకులను వంచిస్తున్నారు. దీంతో ఈ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం చట్టం తేవాలని నిర్ణయించింది. ఈ చట్టం అమలులోకి వస్తే గ్రామాల్లో అధిక వడ్డీలు వసూలు చేసే వడ్డీ వ్యాపారులకు ముకుతాడు వేయొచ్చని అంటున్నారు.

# ఆసీస్‌తో నాలుగో టెస్ట్ మ్యాచ్‌కు ముందు భారత్‌కు ఊహించని ఎదురుదెబ్బ?

## నెట్ సెషన్‌లో గాయపడ్డ కెప్టెన్ రోహిత్ శర్మ

## మోకాలికి పట్టీ వేసిన ఫిజియోలు

## నొప్పితో కుర్చీలో కూర్చొని కనిపించిన కెప్టెన్

## తీవ్రత తక్కువే అయినప్పటికీ పరిస్థితిని పరిశీలించనున్న వైద్యులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్ఠాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ) వేదికగా భారత్–ఆస్ట్రేలియా మధ్య డిసెంబర్ 26 నుంచి నాలుగవ టెస్ట్ మ్యాచ్ ఆరంభం కానుంది. మ్యాచ్‌కు నాలుగు రోజుల ముందు టీమిండియాను ఆందోళనకు గురిచేసే పరిణామం జరిగింది. కెప్టెన్ రోహిత్ శర్మ గాయపడ్డాడు. నెట్ సెషన్‌లో అతడి మోకాలికి దెబ్బ తగిలింది. నొప్పితోనే ప్రాక్టీస్‌ను కొనసాగించినప్పటికీ చివరికి వైద్యుల సాయం పొందాల్సి వచ్చింది. రోహిత్ మోకాలికి ఫిజియోలు పట్టీ వేశారు. దీంతో ప్రాక్టీస్ సెషన్‌లో రోహిత్ నొప్పితో కుర్చీలో కూర్చొని కనిపించాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గాయం అంత తీవ్రమైనది కాకపోయినప్పటికీ నాలుగో టెస్ట్ మ్యాచ్‌కు ముందు ఫిజియోలు అతడి పరిస్థితిని పరిశీలించే అవకాశం ఉందని కథనాలు పేర్కొంటున్నాయి. మరో కీలక బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు ఇప్పటికే గాయమైన విషయం తెలిసిందే. నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో అతడు ఆడడం సందేహమేనంటూ కథనాలు వెలువడుతున్నాయి. తాజాగా రోహిత్ శర్మ కూడా గాయపడడంతో నాలుగో మ్యాచ్‌కు భారత్‌కు గాయాల బెడద తప్పేలా కనిపించడం లేదు. కాగా, భారత జట్టు ఆటగాళ్లందరూ నెట్స్ సెషన్స్‌లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ సుదీర్ఘ సమయం నెట్స్‌లో గడిపారు. విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ కూడా ప్రాక్టీస్ చేశారు.

# కస్టమర్ల ప్రాణాలకు రక్షణేది.. కోహ్లీ రెస్టారెంట్‌కు నోటీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెటర్ విరాట్ కోహ్లీకి కొత్త తలనొప్పులు ఎదురవుతున్నాయి. ఫైర్ సేఫ్టీ విషయంలో సదరుశాఖ నుంచి NOC తీసుకోకుండా అలానే నడుపుతోన్న కోహ్లీకి చెందిన One8 కమ్యూన్' పబ్ అండ్ రెస్టారెంట్‌కు బెంగళూరు మహానగర పాలక సంస్థనోటీసులు జారీ చేసింది. సామాజిక కార్యకర్తలు హెచ్‌ఎం వెంకటేష్, కుణిగల్ నరసింహామూర్తి ఫిర్యాదు మేరకు ఈ నోటీసులు జారీ చేశారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా నోటీసులు ఇవ్వాల్సి వచ్చిందని బీబీఎమ్‌పీ అధికారులు తెలిపారు. యాజమాన్యానికి ఏడు రోజుల గడువు ఇచ్చారు. స్పష్టత ఇవ్వకపోతే బీబీఎంపీ చట్టపరమైన చర్యలు తీసుకోనుంది. ఈ ఏడాది జూలైలో ఇదే రెస్టారెంట్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. నిబంధనలు అతిక్రమించి అర్ధరాత్రి 1, 2 గంటల వరకూ కస్టమర్లకు సేవలందిస్తున్నట్లు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ రెస్టారంట్ చిన్నస్వామి స్టేడియం సమీపంలోని రత్నం కాంప్లెక్స్‌లోని ఆరవ అంతస్తులో ఉంది.

# మెరిసిన తెలంగాణ బిడ్డ.. అండర్ -19 ఆసియా కప్ విజేత టీమిండియా



గొంగడి త్రిష అండర్–19 మహిళల ఆసియా కప్ టోర్నీలో భద్రాచలం(తెలంగాణ) బిడ్డ గొంగడి త్రిష స్టార్‌గా నిలిచింది. 19 ఏళ్ల త్రిష ఈ టోర్నీలో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఐదు ఇన్నింగ్స్‌లలో 53 సగటుతో, 120.45 స్ట్రైక్ రేట్‌తో 159 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ మహిళలతో జరిగిన ఫైనల్లోనూ త్రిష హాఫ్ సెంచరీ చేసింది. 47 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్ ల సాయంతో 52 పరుగులు చేసింది. దాంతో, టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి 117 పరుగులు చేయగలిగింది. అనంతరం లక్ష్య చేధనకు దిగిన బంగ్లాదేశ్

**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్–19 మహిళల ఆసియా కప్ 2024 ప్రారంభ ఎడిషన్‌ను భారత మహిళా జట్టు గెలుచుకుంది. ఆదివారం (డిసెంబర్ 22) బంగ్లాదేశ్ మహిళలతో జరిగిన ఫైనల్లో టీమిండియా 41 పరుగులు తేడాతో విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత మహిళలు నిర్ణీత 20 ఓవర్లలో 117 పరుగులు చేయగా.. ఛేదనలో బంగ్లాదేశ్ 76 పరుగులకే కుప్పకూలింది. మహిళలు 76 పరుగులకే కుప్పకూలారు. పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతో భారత్ నిర్దేశించిన స్వల్ప లక్ష్యం కూడా బంగ్లాకు కొండలా కనిపించింది. బంగ్లా బ్యాటర్లలో జౌరియా ఫెర్దౌస్ (22), ఫహోమిదా చోయా (18) ఇద్దరే రెండెంకల స్కోరూ చేయగలిగారు. భారత బౌలర్లలో ఆయుషి శుక్లా 3, సిసోదియా 2, సోనమ్ యాదవ్ 2, జోషిత ఒక వికెట్ పడగొట్టారు.

# 2024లో మోస్ట్ ప్రాఫిటబుల్ తెలుగు సినిమా ఏదంటే?



చీరలో కృతి శెట్టి యొక్క అందమైన క్లిక్‌లు





శ్రీలీల అద్భుతమైన పోజులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా టాలీవుడ్ లో అనేక సినిమా రిలీజ్ అయ్యాయి. కొన్ని చిత్రాలు మాత్రమే ప్రేక్షకులను అలరించి, బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాయి. వాటిల్లో పాన్ ఇండియా వైడ్ గా సత్తా చాటిన సినిమాలు కూడా ఉన్నాయి. తెలుగులోనే కాకుండా ఇతర భాషల్లోనూ మంచి వసూళ్లు సాధించాయి. 'హను–మాన్', 'కల్కి 2898 %ూణ%', 'దేవర పార్ట్ 1', 'పుష్ప 2: ది రూల్' వంటి నాలుగు తెలుగు చిత్రాలు 2024లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన ఇండియన్ మూవీస్ లిస్టులో ఉన్నాయి. 'టిల్లు స్క్వేర్', 'లక్కీ భాస్కర్', 'సరిపోదా శనివారం' లాంటి సినిమాలు వంద కోట్ల క్లబ్ లో చేరాయి.

అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమా విడుదలైన 14 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా ₹1,500 కోట్లకి వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టింది. కేవలం హిందీలోనే 645 కోట్ల నెట్ కలెక్షన్స్(16 రోజుల్లో) అందుకొని, వందేళ్ల బాలీవుడ్ సినీ ఇండస్ట్రీ చరిత్రను తిరగరాసింది. ఇక ప్రభాస్ నటించిన 'కల్కి' మూవీ ప్రపంచ వ్యాప్తంగా 1100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేయగా.. జూనియర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర 1' చిత్రం 520 కోట్లు కలెక్ట్ చేసింది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ సినిమాలు భారీ వసూళ్లను రాబట్టినప్పటికీ, సినిమా నిర్మాణ వ్యయం ఇతరత్రా విషయాలను లెక్కలోకి తీసుకొని చూస్తే.. 2024లో 'హనుమాన్' మోస్ట్ ప్రాఫిటబుల్ తెలుగు సినిమాగా నిలుస్తుందని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి.

ట్రేడ్ అనలిస్ట్ ప్రకారం, 'పుష్ప 2' మేకింగ్ కోసం సుమారు ₹500 - 600 కోట్ల బడ్జెట్ అయినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ ఈ సినిమా ₹1600 కోట్లు వసూలు చేసిందని అనుకుంటే 166 - 220% లాభ శాతం వస్తుంది. 'హను–మాన్' విషయానికొస్తే, దాదాపు రూ.40 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ₹300 - 350 కోట్లు వసూలు చేసింది. అంటే 650 - 775% లాభ శాతం వస్తుంది. ఈ విధంగా లెక్కించి చూస్తే 'పుష్ప 2' మూవీ కంటే 'హనుమాన్' చిత్రానికి ఎక్కువ ప్రాఫిట్ పర్సంటేజ్ వస్తుంది. కాబట్టి తక్కువ బడ్జెట్‌తో తీసి ఎక్కువ లాభాలు పొందిన 'హనుమాన్' ఈ ఏడాదికి అత్యంత లాభదాయకమైన తెలుగు సినిమా అవుతుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.

కానీ ఇక్కడ లాభ శాతాన్ని కాకుండా లాభాన్ని పరిగణలోకి తీసుకొని చూస్తే మాత్రం.. 'పుష్ప 2' ఈ ఏడాది నిర్మాతలకు అత్యధిక ప్రాఫిట్స్ తెచ్చిపెట్టిన సినిమాగా నిలుస్తుంది. ఇంకా ఈ చిత్రం థియేటర్లలో ప్రదర్శించబడుతోంది కాబట్టి, లాంగ్ రన్ లో మరిన్ని కలెక్షన్స్ వస్తాయి. ఇప్పటికే దాదాపు అన్ని ఏరియాలలో బ్రేక్ ఈవెన్ అయిపోయింది. ఫైనల్ గా థియేట్రికల్ రెవెన్యూ ఎంత వస్తుందనేది పక్కన పెడితే, నాన్–థియేట్రికల్ రూపంలో నిర్మాతల అకౌంట్ లోకి భారీ మొత్తం వచ్చి చేరింది. ఈ మూవీ డిజిటల్, శాటిలైట్ అండ్ మ్యూజిక్ రైట్స్ రికార్డ్ స్థాయి ధరలకు అమ్ముడుపోయినట్లు వార్తలు వచ్చాయి. పెట్టుబడి, ఇతర ఖర్చులు తీసేసినా ప్రొడ్యూసర్స్ హ్యూజ్ ప్రాఫిట్స్ లో ఉన్నట్లే. సో ఏవిధంగా చూసుకున్నా 2024లో 'పుష్ప 2: ది రూల్' మోస్ట్ ప్రాఫిటబుల్ తెలుగు సినిమాగా పేర్కొనవచ్చు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com